కరీంనగర్ వార్త

సోమవారం 15, ఆగస్టు 2022 16 పేజీలు

# అప్పుల వల




**మితిమీరుతున్న లోన్ యాప్‌ల ఆగడాలు**

**ఆర్థిక అవసరాలే లక్ష్యంగా రుణాలు**

**లింకుల ద్వారా వ్యక్తిగత డేటా సేకరణ**

**యువతపై తీవ్ర ప్రభావం**

**అవమానాలు భరించలేక ఆత్మహత్యలు**

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** కరీంనగర్‌లో నివసిస్తున్న గొట్టె అరవింద్‌కు ఇటీవల తన మొబైల్ నెంబర్‌కు ఓ లోన్ యాప్ లింక్ వచ్చింది. ఇదేమిటని చూసి వదిలేశాడు. ఆ వెంటనే సంబంధిత లోన్ యాప్ నుంచి తనకు ఫోన్ వచ్చింది.. మా వద్ద తక్కువ వడ్డీకే లోన్ తీసుకోవచ్చంటూ నమ్మబలికారు.. ఇలా పదే పదే ఫోన్లు చేయడం ద్వారా అరవింద్ ఆ లోన్ యాప్‌లో అన్ని వివరాలు నమోదు చేసి 3 వేల రూపాయల లోన్‌కు అప్లై చేశాడు.. వెంటనే అరవింద్ బ్యాంకు ఖాతాలో నగదు జమ అయ్యింది. అయితే 3 వేల రూపాయలకు గాను 2 వేల రూపాయలు జమ కాగా వెయ్యి రూపాయలు డాంక్యుమెంటేషన్ చార్జీలుగా తీసుకున్నారు.. 10 రోజుల వ్యవధిలో డబ్బులు చెల్లించాల్సిన సమయమివ్వగా తదుపరి 3వ రోజు నుంచే వేధింపులు మొదలు పెట్టారు.

2లో..

# బీసీల సంక్షేమమే ధ్యేయంగా కెసిఆర్ ప్రత్యేక చర్యలు

- ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ వినోద్‌కుమార్
- మంత్రి గంగులతో కలిసి పద్మశాలి హాస్టల్ భవనం ప్రారంభం



16వ పేజీలో...

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** బడుగు బలహీనవర్గాలు, బీసీల సంక్షేమ ధ్యేయంగా సిఎం కెసిఆర్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ వినోద్‌కుమార్ అన్నారు.







# పంద్రాగస్టు వేడుకలకు ముస్తాబు

- నిఘా నీడలో పరేడ్ గ్రౌండ్



**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా సోమవారం నిర్వహించే పంద్రాగస్టు వేడుకలకు పరేడ్ గ్రౌండ్ ముస్తాబయ్యింది.

2లో..







# 10 జిపిఏ సాధించిన విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్

16వ పేజీలో...








# అప్పుల వల



మొదటి పేజీ తరువాయి

నాలుగో రోజు తన వ్యక్తిగత మిత్రులు, బంధువుల ఫోన్లకు లోన్ కట్టాలని ఫోన్లు, మెసేజ్‌లు చేస్తూ ఇబ్బందులకు గురిచేశారు.. దీంతో చేసేదేమీలేక 5 వ రోజే 3500 రూపాయలు చెల్లించి లోన్ క్లోజ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఎదురయ్యింది.

**మైక్రో ఫైనాన్స్ సంస్థలు రూపం మార్చుకున్నాయి..** మైక్రో మాదిరిగానే చిన్న చిన్న యాప్‌ల రూపంలో అడుగుపెట్టాయి. గూగుల్ ప్లేస్టోర్‌లో పుట్టగొడుగుల్లా యాప్‌లను విడుదల చేశాయి. ఆర్థిక అవసరాలతో యాప్‌లను తెరిచి అన్ని వివరాలను ఇచ్చేస్తూ జనాలు డబ్బులు తీసుకుంటున్నారు. తీరా చెల్లింపుల సమయంలో బాధితులు తలలు పట్టుకుంటున్నారు.

**ఫోటోల మార్ఫింగ్‌తో వేధింపులు:** రుణాలు తీసుకుని ఈఎంఐలు చెల్లించని వారితో పాటు చెల్లించని వారిని సైతం అదనపు వడ్డీ కోసం వేధిస్తున్నారు. తక్కువ మొత్తంలోనే అప్పులను ఇస్తూ ఎక్కువ మొత్తంలో వడ్డీలు వసూలు చేస్తున్నారు. తీసుకున్న రుణం స్వల్పమే అయినా వడ్డీలు మాత్రం తలనొప్పి పెట్టిస్తున్నాయి. ఈఎంఐల చెల్లింపుల్లో ట్రాక్ తప్పగానే రుణం తీసుకున్న వారి ఫోటోలనూ ఆ కుటుంబంలోని మహిళల ఫోటోలనూ అత్యంత దారుణంగా మార్ఫింగ్ చేస్తున్నారు. వాటిని బంధువులు, మిత్రుల ఫోన్ నంబర్లకు వాట్సాప్‌లో షేర్ చేస్తున్నారు. ఈ అవమానాలు భరించలేక బాధితులు ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలున్నాయి.

**యువతపై ప్రభావం :** యువత యూట్యూబ్‌లోని వీడియోలకు ఆకర్షితులవుతున్నారు. ఇళ్లలో తల్లిదండ్రులకు తెలియకుండా ఈ యాప్‌ల ద్వారా రుణాలను పొందుతున్నారు. కరోనా సమయం నుంచి ప్రారంభమైన ఈ యాప్‌ల గోల ఇప్పుడు పెరిగిపోయింది. అందరి చేతుల్లోనూ అండ్రాయిడ్ ఫోన్లు ఉండడంతో వీడియోలు చూడగానే క్షణాల్లో యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. ముఖ్యంగా డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులు ఈ విధంగా యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని అప్పులు తీసుకుంటున్నారు. వాటికి చెల్లించాల్సిన ఈఎంఐల కోసం మరోచోట చేతులు చాచాల్సిన పరిస్థితి వస్తోంది. ఫలితంగా రెండు చోట్ల అప్పులు తీరకపోగా రుణ భారం మరింతగా పెరుగుతోంది. వారం రోజులు, 15 రోజులు, నెల రోజులకు ఈఎంఐలు చెల్లించేలా పరిమితి పెడుతున్నారు.

**ఉత్తరాదిలో యాప్‌ల రూపకల్పన:** రుణ యాప్‌ల రూపకల్పన మొత్తం ఉత్తరాదిలో జరుగుతోంది. వాటికి సంబంధించిన సర్వర్లు మాత్రం విదేశాల్లో ఉంటున్నాయి. యాప్‌ల్లో వివరాలు నమోదు చేస్తే చాలా సులభంగా రుణాలు మంజూరు చేస్తామని వస్తున్న ప్రకటనలన్నీ ఉత్తరాది ప్రాంతాల నుంచే ఎక్కువ వస్తున్నాయి. కొన్ని యాప్‌ల సంస్థలు మాత్రం దక్షిణాదిలోని బెంగుళూరు కేంద్రంగా పనిచేస్తున్నాయి. ఈ యాప్‌లు పనిచేయడానికి ఆధారమైన సర్వర్లను మాత్రం విదేశాల్లో నిర్వాహకులు అమర్చుకుంటున్నారు. యాప్‌లో ఉన్న డేటాను పోలీసులకు ఇవ్వకుండా ఉండేందుకు నిర్వాహకులు ఈ విధంగా విదేశాలను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. బాధితులు ఎవరైనా పోలీసులను ఆశ్రయిస్తే మాత్రం కొద్ది రోజుల పాటు మౌనంగా ఉంటున్నారు. ఆ తర్వాత మళ్లీ కథ మామూలుగా నడిపిస్తున్నారు.

**యాప్‌ల ఊబిలోకి దిగొద్దు:** రుణ యాప్‌లు పెద్ద మాయాజాలంగా మారింది. ఈ ఊబిలో అడుగుపెట్టకపోవడమే మంచిదంటూ పోలీసులు చెబుతున్నారు. ఒక్క యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సంప్రదింపులు మొదలుపెడితే మన డేటా మొత్తం మిగిలిన యాప్‌లకు వెళ్తోంది. తక్కువ మొత్తంలో అప్పుల కోసం యాప్‌ల వలలో పడొద్దు..చాలా మంది ఎలాంటి హామీ లేదని భావిస్తున్నారు. ఫోటోలు , బంధువులు, మిత్రుల ఫోన్ నెంబర్లే యాప్‌ల నిర్వాహకులు హామీగా భావిస్తారు. యాప్‌ల ద్వారా రుణాలు తీసుకుని బాధితులుగా మారిన వారు చివరికి పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నా ఫలితముండటం లేదు.

## మానస ఎక్సలెన్స్ పాఠశాలలో ఘనంగా వజ్రోత్సవ సంబరాలు






**జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని మానస ఎక్సలెన్స్ స్కూల్‌లో 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల దినోత్సవ సంబరాలలో భాగంగా ఈ రోజు ప్రీ ప్రైమరీ బ్లాక్ విద్యార్థిని విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్ కాంపెటిషన్ పేరున పోటీలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 75 మంది ప్రీ ప్రైమరి విద్యార్థులు తమ రంగు రంగులో దుస్తులలో,క్రొత్తక్రొత్త వేశాదారణలో వేదికను రంగులమయం చేయడంలో పాఠశాల వాతావరణం స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలలో వెల్లివిరిసింది.ఈ ఫ్యాన్సీ డ్రెస్ కాంపెటిషన్‌లో 75 మంది చిన్నపిల్లలు మహాత్మగాంధి,ఝాన్సీ రాణి,భగత్ సింగ్,నేతాజి,మంగల్ పాండే,పండిట్ నెహ్రూ,బాల గంగాదర్ తిలక్,సరోజిని నాయుడు,రవీంద్రనాథ్ ఠాగూర్,అంబేద్కర్,మదర్ తెరిస్సా ,అబ్దుల్ కలాం,మెదలైన స్వతంత్ర్య పోరాటయోధుల వేశాధారుణలతో చూపరులను ఎంతో ఆకట్టుకున్నారు. విద్యార్థులు కూడా తాము పోషించిన పాత్రల గురించి ఎంతో చక్కగా వివరించారు.ఈ పోటీలలో ప్రత్యేకంగా కొంత మంది పిల్లలు బాలకార్మిక నిర్మూలన,ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం,చెట్లను పరిరక్షించడం,పర్యావరణ పరిరక్షణ వంటి విషయాలపై అవగాహన కల్పించే విధంగా ప్రదర్శించిన వేశాధారణలతో విజేతలుగా నిలిచినా విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ రజిత బహుమతులను ఇచ్చి అబినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు,హరిచరణ్ రావు,మౌనిక రావు,ఉపాద్యాయిని,ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణదానం

**- అజాది కా అమృత్ మహోత్సవ్ వేడుకలతో విద్యార్థులలో దేశభక్తి పెంపు**

**- బిజెపి నియోజకవర్గ ఇంచార్జి ముదుగంటి రవీందర్ రెడ్డి**

**జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని జగిత్యాల బిజెపి నియోజకవర్గ ఇంచార్జి ముదుగంటి రవీందర్ రెడ్డి ఆద్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా బిజెపి నియోజకవర్గ ఇంచార్జి ముదుగంటి రవీందర్ రెడ్డి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా అజాది కా అమృత్ మహోత్సవ్ వేడుకలతో స్వాతంత్రం కోసం పోరాడిన మహనుభావుల జీవిత గాధలు తెలుస్తాయన్నారు. అజాది కా అమృత్ మహోత్సవ్ వేడుకలతో రక్తదానం శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



## హబ్సీపూర్ మాజీ ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల అర్బన్ ,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా రూరల్ మండలం హబ్సీపూర్ మాజీ ఎంపిటిసి ముస్కు దామోదర్ రెడ్డి మాతృమూర్తి ముస్కు వజ్రమ్మ పరమపదించిన సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి నివాళులు అర్పించారు.

## స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలలో భాగంగా చందోళిలో ర్యాలీ

**గొల్లపెల్లి ,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం చందోళి గ్రామంలో సర్పంచ్ రవీంధర్ అధ్యక్షతన 75వ స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకొని పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారన్నారు.ఇందులో భాగంగానే ఈ ర్యాలీ నిర్వహించామని,ప్రతి ఇంటిపై జండాను ఎగురవేయాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలిశెట్టి రవీంధర్,ఎంపిపి అశోక్,వార్డు మెంబర్లు,గ్రామప్రజలు,పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ అనిల్

**కూతురు శుభాకార్యనికి వెళ్లిన ప్రణాళిక సంఘం ఉపాద్యాక్షులు, ఎమ్మెల్యే**



**జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :** తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ అనిల్ కుర్మాచలం కూతురు నిత్యశ్రీ సారీ ఫంక్షన్ కెఎస్ఎల్ కన్వెన్షన్‌లో అదివారం జరిగినది. కార్యక్రమానికి హాజరై నిత్యశ్రీ ని మాజీ ఎంపి ప్రణాళిక సంఘం ఉపాద్యాక్షులు వినోద్ కుమార్,జగిత్యాల ఎమ్మెల్యే దంపతులు డా.సంజయ్ కుమార్ రాధిక,మేయర్ సునీల్ రావు,తదితరులు ఆశీర్వదించారు.

## వజ్రోత్సవ వేడుకల సందర్భంగా చర్చిలో ప్రార్థనలు

**జగిత్యాల టౌన్ ,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని సిఎస్ఐ చర్చ్‌లో ఆదివారం ఆరాదనలో భాగంగా చర్చి ఫాదర్ జీవరత్నం వజ్రోత్సవ వేడుకల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ వేడుకలను పురస్కరించుకొని అత్యంత వైభవంగా జరుగుతున్న స్వతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలు భావితరాలకు స్ఫూర్తిగా నిలువనున్నాయన్నారు. జాతి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు ఈ వేడుకల్లో పాల్గొనాలని ఆయన కోరారు. ఆయన భారతీయ క్రైస్తవ సోదరులకు స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు విజవంతం చేయాలి

**మానకొండూర్, ప్రభాతవార్త:** సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా గౌడ సంక్షమ సంఘం అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి, మండల అధ్యక్షుడు ఎరుకల శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం పిలుపునిచ్చారు. ఈనెల 16న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం భాగ్‌లింగంపల్లిలో తెలంగాణ రాష్ట్ర గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 372జయంతి వేడుకల్లో జిల్లాలోని గీత కార్మికులు, గౌడ పజ్రాప్రతినిధులు, గీత కుల సంఘాల నాయకులు, మహిళ నాయకులు, గౌడ విద్యార్థులు, కళాకారులు, గౌడ కులబాందవులు పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజవంతం చేయాలని కోరారు.

## పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణానికి చెందిన రిటైర్డ్ సబ్ రిజిస్ట్రార్ అత్తినేని రాజ మల్లయ్య మనుమరాలు ఆరాద్య (9) అనారోగ్యంతో నిన్న మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపినారు.వెంట కౌన్సిలర్‌లు పద్మ సింగారావు,కుసరి అనిల్,నాయకులు చిట్ట రమణ,రామ్మోహన్ రావు,గోపు రాజేష్,సమన్ రావు,అరుణ్,రమేష్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంభాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణ విద్యానగర్‌కి చెందిన ఇప్ప హరీష్ తండ్రి ఇప్ప రాజన్న అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వెంట కౌన్సిలర్‌లు పద్మ సింగారావు,కుసురి అనిల్,నాయకులు గోపు రాజేష్,సుమన్ రావు,తదితరులు ఉన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో స్వాతంత్ర్యం సాధించిన మహానీయులకు పాలాభిషేకం

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:

ఆజాదికా అమృత్ మహోత్సవ్ అభియాన్‌లో భాగంగా బిజెపి పార్టీ పిలుపు మేరకు స్వాతంత్ర్యం సాధించిన మహానీయులకు మొగ్ధుంపూర్ గ్రామంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని శుభ్రం చేసి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలు లెక్క చేయకుండా భారత మాతను బాసిన సంకెళ్ళను తెంచి వేయడానికి పడరాని శిక్షలు పడి ఉరికంబాలు ఎక్కి ప్రాణాలను త్యాగం చేసిన వారిని స్మరించుకోవడం మన విధిగా భావించి వారి త్యాగాలను మరవరాదని, వారి అడుగుజాడల్లో నడవాలని స్వాతంత్ర్య వీరుల పోరాట ఫలితమే మనందరికి స్వాతంత్ర్యం దక్కిందని తెలిపారు. బిజెపి మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్ మాట్లాడుతూ.... నగునూర్ గ్రామ పంచాయితీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేసి పూలమాల వేసి దాదాపు వెయ్యి సంవత్సరాలు బానిసత్వంలో కొట్టుమిట్టాడుతున్న హిందూస్థాన్ ప్రజలను మొగులాయిలు, డచ్, పోర్చుగీస్, ఆంగ్లేయుల పాలనలో నరకయాతన నుండి స్వేచ్ఛ స్వాతంత్ర్యం కొరకు తమ హక్కు అని నినదిస్తూ వేలాదిగా ఈ భారత పుణ్యభూమిలో పోరాడి వీరమరణం పొందిన ఎందరో త్యాగధనుల పోరాటం ఈనాటి ఈ స్వాతంత్ర్యం వీరి త్యాగాలను నేటి తరం ఎల్లప్పుడు స్మరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల నాయకులు, మోర్చా నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మై గిఫ్ట్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థికసాయం

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మై గిఫ్ట్ యువ సేవా సంస్థ ఆధ్వర్యంలో మైగిఫ్ట్ రథసారథి, ఆర్మీ అధికారి పెరుక రాజు తిరువనంతపురంలో పనిచేస్తున్న అనిల్ కుమార్ అనే వ్యక్తి ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతుండగా, అతని కుమార్తె విద్య ఖర్చుల నిమిత్తం పెరుక రాజు 50 వేల చెక్కును ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్మీ అధికారి పెరుక రాజు మాట్లాడుతూ మైగిఫ్ట్ యువ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలను ఆదుకునేందుకు ముందుకు రావడం జరుగుతుందన్నారు. 2001లో ప్రారంభమైన మై గిఫ్ట్ సేవా స్వచ్ఛంద సంస్థ ఇప్పటికి పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని మైగిఫ్ట్ సంస్థ రథసారథి పెరుక రాజు తెలిపారు. నిరుపేద కుటుంబానికి 50 వేల ఆర్థిక సాయాన్ని అందజేసిన పెరుక రాజును నర్సింగాపూర్ గ్రామ స్తులే కాకుండా మండల ప్రజలు అభినందించారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన టిఆర్ఎస్‌నేత

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం రామారావుపల్లి గ్రామ సర్పంచ్ కమలాకర్‌రావు కూతురు వనజ(42) అనారోగ్యంతో మృతిచెందగా, సర్పంచ్ కుటుంబాన్ని టిఆర్ఎస్ నేత మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ధైర్యాన్ని చెప్పారు. ఆయన వెంట స్థానిక ఉపసర్పంచ్ లావణ్య ఆనంద్, నాయకులు సంజీవ్, నాగరాజు, నర్సింహారెడ్డి, శ్రీనివాస్, పూర్ణచందర్, తిరుపతి, రాములు, మల్లేశం ఉన్నారు.



## స్వాతంత్రం కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

**- ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

ముత్తారం, ప్రభాతవార్త.

స్వాతంత్రం కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఘనత, త్యాగాల చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మండల కేంద్రంలోని కాసర్ల గడ్డలో ఆదివారం ఆయన జెండా ఆవిష్కరించారు. అనంతరం అక్కడి నుంచి ఆజాది కా గౌరవ్ పాదయాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... స్వాతంత్ర సమరయోధుల కోసం ఎఐసిసి ఇచ్చిన పిలుపు మేరకు ఆజాది కా గౌరవ్ పాదయాత్రలో పాల్గొని స్వాతంత్ర సమరయోధుల కోసం నివాళి అర్పించిన ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల హృదయపూర్వక అభినందనలు తెలిపారు. 19వ శతాబ్దంలో కాంగ్రెస్ పార్టీ అహింసా మార్గం ద్వారా బ్రిటీష్ సామ్రాజ్యం నుంచి స్వాతంత్రం తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, హింసను తలపెట్టకుండా శత్రువును కొల్ల కొట్టకుండా అహింసా మార్గంలో నడిచిన గొప్ప వ్యక్తి మహాత్మ గాంధీ అని, అహింస మార్గాన్ని ఆచరణలోకి తీసుకున్నప్పుడే మహాత్మ గాంధీ బాటలో నడిచిన వారమవుతామని, హింసా మార్గంలో ప్రయాణించి మహాత్మ గాంధీకి నివాళి అర్పించినంత మాత్రాన గాంధీ బాటలో నడిచినట్టేనా అని ప్రశ్నించారు. స్వాతంత్రం తీసుకొని వచ్చిన మహానీయుల ఆలోచనలను ఇప్పుడున్న టిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు ఆచరణలోకి తీసుకు రావడం లేదని విమర్శించారు. ఇందిరా గాంధీ తీవ్రవాదుల చేతుల్లో దేశ సమగ్రత, పరిరక్షణ కోసం, ప్రాణ త్యాగం చేసిన మహానీయురాలని, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులకు ఇలాంటి గొప్ప నాయకులు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు మద్దెల రాజయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎడవేన సంపత్, కాంగ్రెస్ నాయకులు బుచ్చం రావు, తూటి రఫీ, గోవిందుల ఆనంద్, కోల విజయ్ గౌడ్, గోపి, అల్లం కుమారస్వామి, దుండె రాజేందర్, తాళ్లపల్లి విష్ణు గౌడ్, ఇనుముల ప్రదీప్ కుమార్, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

**- గౌడ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు విష్ణు వర్ధన్ గౌడ్**

ముత్తారం, ప్రభాతవార్త.

ఈ నెల 16న ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని గౌడ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తాళ్లపల్లి విష్ణు వర్ధన్ గౌడ్, నియోజక వర్గ కన్వీనర్ దాసరి చంద్రమ ఔళి, ప్రధాన కార్యదర్శి తోడేటి శశి కుమార్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ... సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 372వ జయంతి ఉత్సవాలను హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు, మంథని నియోజక వర్గంలోని ముత్తారం మండలం నుంచి గీత కార్మికులు, గౌడ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ముత్తారం మండల గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర రవీందర్ గౌడ్, మండల నాయకులు మల్యాల స్వామి గౌడ్, సంగం నాయకులు కోల విజయ్ గౌడ్, భూషనవేన దేవేందర్ గౌడ్, బోడ శ్రీనివాస్ గౌడ్, తిప్పని శంకర్ గౌడ్, బుర్ర క్రిష్ణ గౌడ్, దాసరి పవన్ కళ్యాణ్ గౌడ్, వీరగోని అంజి గౌడ్ తదితరులున్నారు.



## ఒక లక్ష నాణేలతో జాతీయ జెండాను రూపొందించిన యువకుడు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రానికి చెందిన బక్కుల పొన్నం శ్రీనివాస్ అనే యువకుడు 75వ భారత జాతీయ వజ్రోత్సవాల సందర్భంగా ఒక లక్ష 25 పైసలు నాణేలతో జాతీయ జెండాను రూపొందించారు. మూడు రంగుల స్థానంలో ఈ నాణేలను అమర్చడంతో పాటు జెండాను కూడా నాణేలతో తయారు చేశారు. ఆరు ఫీట్ల ఎత్తు మూడు ఇంచుల వెడల్పు జెండా తయారు చేసి స్వాతంత్ర్య దినోత్సవం రోజు ఆవిష్కరించడం జరుగుతుందని శ్రీనివాస్ తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ తల్లి, గాంధీ, హరితహారం వంటి చిత్రాలను కూడా నాణేలతో రూపొందించి వాటిని కూడా పంద్రాగస్టు సందర్భంగా ప్రదర్శించనట్లు శ్రీవాస్ తెలిపారు.

## తాటచెట్టుపై జెండా ఎగురవేసిన గౌడ కులస్తులు

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని శాత్రాజుపల్లిలో గౌడ కులస్తులు తాటిచెట్టుపై ఆదివారం జెండా ఎగురవేసి జాతీయవాదం దేశభక్తిని చాటుకున్నారు. గౌడ కులస్తుల దేశభక్తికి ప్రజలు అభినందించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ యువకులు శ్రీనివాస్, రవి, వంగ మహేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన నియామకం

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురి మండల రజక సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం



ఏకగ్రీవంగా ఎన్నుకోగా, అధ్యక్షుడిగా ర్యాగల్ల నారాయణ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా సంగెపు గంగారాం, కోశాధికారిగా నస్పురి కిషన్, ఉపాధ్యక్షులు రఘు, కార్యదర్శులుగా పుట్టపాక సంతోష్, బండపల్లి సంతోష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎన్నుకోబడిన కార్యవర్గాన్ని రజక సంఘం సభ్యులు సన్మానించారు.

## ఒగ్గు కళాకారులచే ప్రదర్శన

**ధర్మపురి, ప్రభాతవార్త :** స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా స్థానిక మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆదివారం నంది విగ్రహం సమీపాన జానపద, ఒగ్గుకళాకారులచే ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా భారత స్వతంత్ర్య ఉద్యమానికి సంబంధించి ఉద్యమకారుల స్ఫూర్తితో పాటు వారి పోరాట పటిమను పాటల రూపంలో కళాకారులు ప్రదర్శించారు. అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరై ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, కమిషనర్ రమేష్, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



# సిఎం కెసిఆర్ విఆర్ఎలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలి

**- హామీలను నెరవేర్చే వరకు విఆర్ఎలకు కాంగ్రెస్ మద్ధతు**

**- ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

ముత్తారం, ప్రభాతవార్త.

ప్రగతి భవన్, అసెంబ్లీ సాక్షిగా సిఎం కెసిఆర్ విఆర్ఎలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలి ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. విఆర్ఎలకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ ముత్తారం మండల విఆర్ఎలు చేపట్టిన సమ్మె ఆదివారం 21వ రోజు కొనసాగింది. ఈ సమ్మె శిబిరంలో విఆర్ఎల జెఎసి ప్రధాన కార్యదర్శి కూరాకుల రాజు, ఉపాధ్యక్షులు ఊదరి నాగరాజు, జిల్లా కో కన్వీనర్ అంజయ్య, మండలంలోని విఆర్ఎలు కూర్చున్నారు. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని ఎఐసిసిస కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు సందర్శించి మద్ధతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా 23వేల మంది విఆర్ఎలు చాలీచాలని వేతనాలత బతుకునీడుస్తున్నార అన్నారు. ప్రస్తుతం విఆర్ఎలకు ఇచ్చే గౌరవ వేతనంతో కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితి లేదని అన్నారు. దీంతో అప్పులు, ఆత్మహత్యలే వారికి శరణ్యమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా విఆర్ఎలకు పే స్కేల్, పదోన్నతులు, వారసులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ఐదున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇంత వరకు అమలు పరచకపోవడం సరికాదని, ఇప్పటికైనా వారికి ఇచ్చిన హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. లేకపోతే రానున్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సమస్యలన్నింటినిప్రదాన అంశంగా తీసుకొని పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు మద్దెల రాజయ య్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎడవేన సంపత్, కాంగ్రెస్ నాయకులు బుచ్చం రావు, తూటి రఫీ, గోవిందుల ఆనంద్, కోల విజయ్ గౌడ్, గోపి తదితరులున్నారు.



## విద్యుదాఘాతంతో బర్రె మృతి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం సీతంపేట గ్రామానికి చెందిన పంచిక మధూకర్‌కు చెందిన బర్రె విద్యుదాఘాతంతో శనివారం రాత్రి మృతి చెంది. శనివారం ఉదయం మేతకు వెళ్లిన బర్రె సాయంత్రానికి తిరిగి ఇంటికి రాకపోవడంతో యాజమాని మధూకర్ చుట్టూ పక్కల పత్తి చేనులు, పొలాల్లో వెతుకగా కనిపించలేదు. ఈ క్రమంలో గ్రామ శివారులోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద షాక్‌కు గురై బర్రె మృతి చెందినట్లుగా గుర్తించాడు. వెంటనే సర్పంచ్ పులిపాక నగేష్, ఉప సర్పంచ్ జక్కుల ఒదెలుకు సమాచారం అందించాడు. దీంతో వారు అక్కడికి చేరుకొని విద్యుత్ శాఖ అధికారులకు సమాచారాన్ని తెలియజేశారు. కాగా తాను నిరుపేద కుటుంబానికి చెందినవాడనని, బర్రె ద్వారా వచ్చే పాలను అమ్ముకుంటూ తన కుటుంబ పోషించుకుంటున్నానని బోరున విలపించాడు. బర్రె విలువ సుమారు 60వేల రూపాయలు ఉంటుందని, తనకు ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందించాలని వేడుకున్నారు.



## అంబరాన్నంటిని వజ్రోత్సవ సంబురాలు

పాలకుర్తి, ప్రభాతవార్త.

దేశ స్వాతంత్ర వజ్రోత్సవ సంబురాలు పాలకుర్తి మండలంలో అంబరాన్నంటుతున్నాయి. గత వారం రోజులుగా జరుగుతున్న సంబురాలు పతాక స్థాయికి చేరుకున్నాయి. గ్రామ గ్రామాన పాలకులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, అనధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, కార్మిక, కర్షక సంఘాలు, రాజకీయ పార్టీలకు చెందిన అందరూ వజ్రోత్సవ వేడుకల్లో తలామునకలు అయ్యి ఉన్నారు. గ్రామ గ్రామాన ర్యాలీలు, పాదయాత్రలు, ఇండ్లపై జాతీయ పతాకాల ఎగురవేత, బైక్ ర్యాలీలు, సభలు, సమావేశాలు, ఆటల పోటీలు, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి. వజ్రోత్సవ వేడుకల్లో జాతీయ భావం పెంచే విధంగా మండలంలో పోలీస్ శాఖ ఫ్రీడం రన్ నిర్వహించింది. అధికారులు గ్రామ, గ్రామాల్లో క్రీడా పార్కులను ఏర్పాటు చేశారు. అనేక చోట్ల మొక్కలు నాటారు. బసంతనగర్ వర్కర్స్ క్లబ్‌లో గత రెండు రోజుల నుంచి క్రీడోత్సవాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఆదివారం బసంతనగర్ సర్పంచ్ కట్టెకోల వేణుగోపాల్ రావు, మండల అధికారుల మధ్య జరిగిన కబడ్డీ పోటీలు ఆకట్టుకున్నాయి. స్థానికంగా ఉన్నటువంటి యూనివర్సల్ పాఠశాల విద్యార్థులు, ఆలివర్ పాఠశాల విద్యార్థులు, జిల్లా పరిషత్ బసంతనగర్ విద్యార్థులు తిరంగ ర్యాలీలను నిర్వహించి జాతీయ భావాన్ని పెంచారు. కాంగ్రెస్‌కు చెందిన మక్కాన్‌సింగ్, బిజెపికి చెందిన కౌశిక హరి బసంతనగర్‌లో కార్మికులతో కలిసి ర్యాలీలు నిర్వహించారు. అలాగే కార్మిక నాయకులు సూర సమ్మయ్య కూడా ర్యాలీ నిర్వహించి వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. సోమవారం జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని గ్రామాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. జాతీయ జెండాను అత్యంత గౌరవంగా సోమవారం ఆవిష్కరించేందుకు అందరూ సిద్ధమవుతున్నారు.





## ఝార్ఖండ్ గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్న విద్యార్థి

ముత్తారం, ప్రభాతవార్త.

దన్‌బాద్ ఐఐటి ఐఎస్ఎంలో ఎంటెక్ మైనింగ్ ఇంజనీరింగ్ విభాగంలో రామగిరి మండలం ఆదివారంపేట గ్రామానికి చెందిన ఏలువాక మల్లయ్య కుమారుడు ఏలువాక శ్రీకాంత్ టాపర్‌గా నిలిచాడు. ఈ మేరకు దన్‌బాద్‌లో శనివారం జరిగిన 41వ వార్షికోత్సవ కన్వోకేషన్ కార్యక్రమంలో ఝార్ఖండ్ గవర్నర్ రమేష్ బైస్ చేతుల మీదుగా బంగారు పతకంతోపాటు ప్రశంస పత్రాన్ని ఏలువాక శ్రీకాంత్ అందుకున్నారు. దీంతో మండల ప్రజలు, గ్రామస్థులు ఏలువాక శ్రీకాంత్‌ను, ఆయన కుటుంబ సభ్యులను అభినందించారు.




## సిఎంపిఎఫ్ ఆఫీస్‌ను హైదరాబాద్‌కు తరలించే ప్రయత్నాన్ని విరమించుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సిఎంపిఎఫ్ ఆఫీస్‌ను హైదరాబాద్‌కు తరలించే ప్రయత్నాన్ని విరమించుకోవాలని సింగరేణి కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రికి, కోల్ సెక్రటరీకి, సింగరేణి సిఅండ్ఎండికి పంపిన లేఖలో పేర్కొన్నట్లు నాయకులుతెలిపారు. ఆదివారం గోదావరిఖనిలో జరిగిన సింగరేణి కార్మిక సంఘాల నాయకుల సమావేశంలో టిబిజికెఎస్, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, సిఐటియు, బిఎంఎస్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి, వాసిరెడ్డి సీతారామయ్య, బి.జనక్ ప్రసాద్, టి.రాజారెడ్డి, యాదగిరి సత్తయ్యలు మాట్లాడారు. గోదావరిఖనిలో ఉన్న ప్రస్తుత సిఎంపిఎఫ్ ప్రాంతీయ కార్యాలయాన్ని హైదరాబాద్‌కు మార్చాలనే ప్రతిపాదన ఈ నెల 16న నాగాపూర్‌లో జరగనున్న కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ బోర్డు ఆఫ్ ట్రస్ట్ యొక్క ఏజెండా అంశాలలో సిఎంపిఎఫ్ ఆఫీస్ హైదరాబాద్‌కు తరలించే విషయం చేర్చబడిందని తెలిపారు. మెజారిటీ కార్మికులకు సేవలందించడం కోసం గోదావరిఖనిలో సిఎంపిఎఫ్ ఆఫీసును కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, కోల్ సెక్రటరీలు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మిక సంఘాలన్ని కలిసి ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.



## కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎంపిక

పాలకుర్తి, ప్రభాతవార్త.

మండలంలోని కుక్కలగుడూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖను ఆదివారం మండల అధ్యక్షుడు గంగాధర రమేష్ గౌడ్ ఎంపిక చేశారు. అధ్యక్షులుగా మేడం బాపు, ఉపాధ్యక్షులుగా పొన్నం శేఖర్, ప్రధాన కార్యదర్శి మంతెన స్వామి, కార్యదర్శిగా కట్కూరి చందు, ప్రచార కార్యదర్శిగా బెక్కం మల్లేష్, సంయుక్త కార్యదర్శులుగా తిప్పని వెంకటేష్, ఎనగందుల కిషన్, కోశాధికారిగా శ్రీపతి సురేష్, గౌరవ అధ్యక్షులుగా పత్తిపాక శంకరయ్య, శ్రీపతి శంకరయ్య, సలహాదారులుగా పోతరాజు శంకరయ్య, కొడూరి తిరుపతి, ఆర్గనైజర్‌గా మాచర్ల శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు.



## బిఎంఎస్ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాలతో బైక్ ర్యాలీ

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఆజాది కా అమృత్ మహోత్సవ సందర్భంగా బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాలతో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. గోదావరిఖని కేంద్ర కార్యాలయం నుంచి మెయిన్ చౌరస్తా, పరుశరాం నగర్, జవహార్ నగర్, శిశు మందిర్ వరకు ర్యాలీ కొనసాగించారు. అనంతరం శిశు మందిర్‌లో సమావేశాన్ని చేపట్టారు. అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా బిఎంఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇన్‌ఛార్జి, జెబిసిసిఐ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం వివిధ యూనియన్ల నుంచి బిఎంఎస్‌లో చేరగా వారికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు పులి రాజారెడ్డి, మండల రమాకాంత్, పొన్నమనేని వేణుగోపాల్ రావు, ఆకుల హరిణ్, సాయవేణి సతీష్, వడ్డెపల్లి కుమారస్వామి, పెండెం సత్యనారాయణ, అరుకాల ప్రసాద్, మామిడి స్వామి, గాజుల వెంకటస్వామి, తాట్ల లక్ష్మయ్య, సిరిపురం నర్సయ్య, పల్లె శ్రీనివాస్, పోతరవేణి విజయ్ కుమార్, ఎల్లావుల కోటయ్య, బోడకుంట రాజేశం, రాపోలు వజ్ర వేణు, మూదాం సత్తయ్య, నీలం రవి, అనుప రమేష్, యాదగిరి, నరేష్, వల్లెపు సురేష్ తదితరులున్నారు.



## ఘన సన్మాన కార్యక్రమానికి హైదరాబాద్‌కు వెళ్ళిన ఉద్యమకారులు

**-- సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాట్లాడుతున్న ఐలయ్య యాదవ్**

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా ఇంచార్జ్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మాన కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా నుండి అధిక సంఖ్యలో ఉద్యమకారులు బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం వచ్చి ఏడు సంవత్సరాలు గడుస్తున్నా తమను ఎవరు పట్టించుకోవడం లేదని నేడు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తమను గుర్తించి సన్మానం చేసినందుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్‌కు, పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ గుండేటి ఐలయ్య యాదవ్‌కు వారు ధన్యవాదములు తెలిపారు. ఆనాడు రాష్ట్రం కోసం తాము ఎంతో కష్టపడ్డామని ఆర్థికంగా చాలా నష్టపోయామని సిఎం కేసీఆర్ తమని గుర్తించి వెంటనే ఉద్యమకారులు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ... ఆనాడు తెలంగాణ కొరకు ముందుండి ఉద్యమం చేసి సీమాంధ్ర పాలనలో జైలు పాలయ్యామని, పెద్దపల్లి జిల్లా నుండి 150 మందికి వచ్చామని, ఉద్యమ రథసారధి సిఎం కేసీఆర్ కనీసం ఇప్పుడైనా ఉద్యమకారుల కోసం ఆలోచించాలని, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులకు న్యాయం చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లాలోని ఉద్యమకారులు పాల్గొన్నారు.



## దేశభక్తిని చాటిన మల్యాల గీత కార్మికులు

మల్యాల, ప్రభాత వార్త:



భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకంకు ఎనలేని గౌరవ లభిస్తుంది. ఈ సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పలువురు కార్మికులు దేశ భక్తిని చాటుతూ జాతీయ జెండాలను తాటిచెట్ల పైకి ఎక్కి ఎగరవేశారు. చెట్లపై ఎగరవేసిన జెండా రెపరెపలాడుతుండగా గీత కార్మికులు సెల్యూట్ చేశారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం అధ్యక్షులు యాగండ్ల సుమన్ గౌడ్ పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న దేవాలయానికి వాటర్ ఫ్రీజర్ అందజేసిన సర్పంచ్ కుమారుడు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయానికి లంబాడి తండా గ్రామ సర్పంచ్ గూగులోతు లక్ష్మి వస్రం నాయక్ కుమారుడు రాజేందర్ నాయక్ వాటర్ ఫ్రీజర్ అందజేశారు. ఈ సందర్భంగా గుగులోతు రాజేందర్ నాయక్ మాట్లాడుతూ... నాకు ఉద్యోగం రావాలని భక్తులు కోరుకోగానే కొంగు బంగారం అయ్యేలా చేసే ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని నాకు ఉద్యోగం వస్తే భక్తులకు మంచినీటి సౌకర్యం కోసం వాటర్ ఫ్రీజర్ అందజేస్తానని మొక్కుకోగానే కోరిక మన్నించిన ఓదెల మల్లన్న దేవుని ఆశీస్సులతో ముంబైలో నాబార్డ్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా ఉద్యోగం వచ్చింది. మొదటి నెల జీతంతో భక్తుల సౌకర్యార్థం కూల్ వాటర్ ఫ్రీజర్ ఆలయానికి ఆదివారం అందజేశారు. వాటర్ ఫ్రీజర్‌ను ఆలయ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ఎంపిపి కునారపు రేణుక ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, లంబాడి తండా సర్పంచ్ గుగులోతు లక్ష్మీ వస్రం నాయక్, పాలక మండలి సభ్యులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, కనికిరెడ్డి సతీష్, చింతం వెంకటస్వామి, కర్రె కుమారస్వామి, నాయకులు దేవిలాల్, ఆలయ సీనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమీషనర్ సల్వాది సమ్మయ్య తెలిపారు. ఆదివారం మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ ఆదేశానుసారం ప్రతి ఆదివారం 10.10 గం.లకు మున్సిపల్



కమీషనర్ ఆదేశాలతో సానిటరి ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని 14వవార్డు, 2వ వార్డులలో కౌన్సిలర్లు మర్రిపోచయ్య, యామరాజయ్యతో కలిసి టైర్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించి కుండీలలో ఉన్న నీటిని తొలగించారు. అనంతరం దోమల నివారణకు మాలతిన్ స్ప్రే చేయించి బ్లీచింగ్ పౌడర్ మురికి కాలువలలో వేయించారు. ఖాళీ ప్లాట్‌లలో నీరు నిల్వ ఉండడం వలన ఆయిల్ బాల్స్ వేశారు. అనంతరం కౌన్సిలర్ పురుషోత్తం మాట్లాడుతూ మన ఇంటిలో, పరిసరాల్లో ప్రతి ఆదివారం కుండీలలో, కూలర్స్‌లలో పాతబడిన టైర్లలో కొబ్బరిచిప్పల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. నీరు నిల్వ ఉన్నట్లయితే లార్వా తయారై దోమలు వ్యాప్తి చెంది రోగాలు వ్యాప్తి చెందుతాయని తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకున్నట్లేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ముజీబ్, ధర్మేంధర్, పారిశుద్ధ్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## సుందరగిరి గుట్టెక్కి వెంకన్నను దర్శించుకుందాం రండి

**శ్రావణమాస సందడి ఆరంభంతో వనబోజనాలకు పర్యాటకుల పై**

చిగురుమామిడి, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాముఖ్యం పొందిన పుణ్యక్షేత్రంగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని వెంకటేశ్వర ఆలయంతో బాటు గుట్ట ప్రాముఖ్యత సంతరించుకుంటున్నాయి. పురాతన చరిత్ర కలిగిన ఈ గుట్టకు వందల సంవత్సరాల నుండి భక్తుల తాకిడి దిన దినం పెరుగుతూ వస్తా ఉన్నది. పైన వెంకన్న, ఆంజనేయ, శివాలయాలు ఉన్నాయి. భక్తులు స్నానం ఆచరించటానికి ఎప్పటికీ ఎండిపోని నీటి వసతి కోనేరు ఉన్నది. త్రాగునీటి సౌకర్యం నిమిత్తం పాలగుండం పిలువబడే మరొక కొలను కూడా ఉన్నది. వేంకటేశ్వర భక్తులు కోనేరులో స్నానమాచరించి స్వామి వారికి మొక్కులు చెల్లించుకుంటారు. ఇక





గుట్టను ఎక్కడానికి అప్పట్లో పూర్తి స్థాయిలో మెట్లు లేకపోవడం వలన భక్తులు ఎక్కుటకు శ్రమించవలసి వచ్చేది. గతంలో విద్యుత్ సౌకర్యంతో బాటు కింది నుండి మంచినీటి సౌకర్యం కూడా ఉండేది. కాలక్రమేణా పట్టించుకునే వారు లేకపోవడంతో కొన్నేళ్ళుగా అట్టి సౌకర్యాల లేమి వలన భక్తులు ఇక్కట్లు పడవల్సి వచ్చేది. గుట్టపై ఉన్న సమస్యలను తీర్చుటకు తమ వంతు ప్రయత్నంగా సుందరగిరి స్వచ్ఛంధ సంస్థ పేరుతో గుట్టపైకి మెట్లు, విద్యుత్ సౌకర్యం, పైన ఉన్న ఆలయాల పునర్నిర్మాణం వంటి పనులకు శ్రీకారం చుట్టారు. దాతలు, గ్రామస్థుల సహకారంతో అందమైన మెట్ల నిర్మాణం పూర్తి అయింది. మిగిలిన పనులను కూడా పూర్తి చేసే ప్రయత్నంలో స్వచ్ఛంధ సంస్థ ఉన్నట్లు సమాచారం. శ్రావణ మాసంలో గుట్టపైన నిత్య ప్రత్యేక పూజలు జరుగుతాయని అర్చకులు శేషం





శ్రీనివాసాచార్యులు అంటున్నారు. రండి ఎంచక్కా మెట్లు ఎక్కి ఆపద మొక్కుల వాడు సుందరగిరి వెంకన్న స్వామి దర్శించుకుందాం. భక్తితో బాటు మానసిక ఉల్లాసం మీ సొంతం. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుందరగిరి చేరుకోవటానికి బస్సు సౌకర్యం ఉన్నది. ఎందుకు ఇక ఆలస్యం బయల్దేరండి.

## ఎస్ఎస్‌సి బ్యాచ్ 1992-93 ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదవి తరగతి చదివిన 1992-93 బ్యాచ్ విద్యార్థులు పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ మీదుగా పోలీస్ స్టేషన్ నుండి తిరిగి బస్‌డిపో వరకు తిరంగ ర్యాలీ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 199293 విద్యార్థులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులు హుస్సెన్, శృతి, గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఆదివారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులు మహాత్మగాంధీ విగ్రహాలను శుద్ధి చేసి పాలాభిషేకం చేసి అనంతరం పూలమాలతో అలంకరించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్‌లు మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకోవడం సంతోషకరమని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలిసిన అవసరం ఉందని, వారి కృషి వల్ల ఈరోజు మనం స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామని, అలాంటి మహనీయుల సేవలు భావితరాలకు తెలియజేవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెవైఎం నాయకులు దొనికెల నవీన్, చెట్లపల్లి మీనా, మన్నె గంగాధర్, రమేష్‌యాదవ్, ఆర్మూర్ రంజిత్, కొల్లెపు శ్రీనివాస్, బండారి రమేష్, ఎదులాపురం కుమార్, సుంకె ఆశోక్, శ్రీకాంత్, కుడుకుల రఘు, మిట్టపల్లి శివ, తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

అజాద్ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా మండలంలోని కుస్తాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మల్లాపూర్ మండల జనరల్ సెక్రటరి మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునావత్‌రాజుకి ఆదివారం భారతమాత జ్ఞాపికను అందజేశారు. అలాగే స్వాతంత్ర్యంలో పాల్గొన్న అమరవీరులను స్మరించుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో హెచ్ఎం సునావత్ రాజు,



# కాంగ్రెస్ నాయకుల త్యాగాల ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం

### - ఏఐసిసి జాతీయ కార్యదర్శి శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త

భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకరావటానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో త్యాగాలకు సిద్ధపడిందని వారి త్యాగాల ఫలితమే నేడు దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తుందని ఏఐసిసి జాతీయ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం మంథని పట్టణంలో ఆజాదీకా గౌరవ్ యాత్ర ముగింపు సమావేశంలో ఆయన ముఖ్యఅథితిగా పాల్గొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన త్యాగాలను ఆయన కొనియాడారు. రాబోయే తరలవారికి వారి త్యాగాలను తెలియజేసే విధంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పాటుపడాలన్నారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ నాయకుల త్యాగాలను దేశ ప్రజలకు తెలియనీయకుండా కుటిల ప్రయత్నం చేస్తున్నారని దీనిలో భాగంగానే ఈడీ ద్వార కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలకు నోటీసులు ఇప్పించారని ఆయన ఆన్నారు. భారతదేశానికి గాంధీ చేసిన సేవలను ఆయన చూపి మార్గంలో ప్రతిఒక్కరు నడుచుకోవాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకరావటానికై జవహార్‌లాల్ నెహ్రూ 9సంవత్సరాలు జైలులోఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అలాంటి వారి త్యాగాల ఫలితమే నేడు మనం స్వాతంత్ర్య ఫలాలు అందుకుంటున్నామని ఆయన అన్నారు. స్వాతంత్ర్య వచ్చిన తరువాత జవహార్‌లాల్‌నెహ్రూ, సర్దార్‌వల్లబాయ్ పటేల్‌లాంటి మహనీయులు దాదాపు 545చిన్న రాజ్యాలను భారతదేశంలో విలీనం చేయించిన ఘనత దక్కిందన్నారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో దేశంలో గరీభీహఠావో కార్యక్రమాన్ని చేపట్టి ఇల్లులేనివారికి ఇల్లు, భూమిలేని వారికి భూమి ఇచ్చి బ్యాంకులను జాతీయకరణ చేయటం జరిగిందన్నారు. దేశసరిహద్దులను కాపాడే ప్రయత్నంలో బంగ్లాదేశ్‌తో యుద్ధం చేసి గెలిచిన ఘనత దక్కిందన్నారు. దేశంకోసం ఇందిరాగాంధీ ప్రాణత్యాగం చేసిందన్నారు రాజీవ్‌గాంధీ టెక్నాలజీని దేశానికి అందించాడని అదేవిధంగా అనేక రంగాల్లో దేశాన్ని ముందుకు తీసుకవచ్చాడని అలాంటి వ్యక్తి కూడ దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ దేశం కోసం ప్రాణాలు అర్పించిన పార్టీ అని ఇలాంటి పార్టీని నేడు కొంత మంది విమర్శించటం సిగ్గుచేటన్నారు. ప్రస్తుతం కేంద్రం ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజీల్, నిత్యవసర సరుకల ధరలను తగ్గించాలని 75సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత దేశ ప్రజలు కోరటం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, డిసిసి అదికార ప్రతినిధి ఇనుముల సతీష్, టిపిసిసి కిసాన్‌సెల్ కోఆర్డినేటర్ శశిభూషణ్‌కాచే, డిసిసి మహిళా కార్యదర్శి అయేషాతిమా, సీనియర్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, జంజర్ల శేఖర్, ఆజీంఖాన్, మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమసురేశ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మూల సరోజన, పేరవేన లింగయ్యయాదవ్, చొప్పరి సదానందం, తొట చంద్రయ్య, బిసిసెల్ ఇంఛార్జీ బండారి ప్రసాద్, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, బార్‌అసోషియేషన్ ఉపాద్యక్షుడు రఘోత్తంరెడ్డి, ఐఎన్‌టియుసి నాయకుడు జనక్ ప్రసాద్, పోలు శివ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, అలీం, ముస్కుల సురేందర్‌రెడ్డి, కుడుదుల వెంకన్నతో పాటు మంథని డివిజన్‌లోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



# ఆత్మకూర్ నుండి వెల్లుల్ల వరకు జడ్పిటిసి పాదయాత్ర

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా జడ్పిటిసి కాటిపెల్లి రాధ శ్రీనివాస్‌రెడ్డి ఆత్మకూర్ నుండి వెల్లుల్ల వరకు ఆదివారం పాదయాత్ర నిర్వహించారు. సుమారు 500 మంది కాంగ్రెస్ నాయకులతో కలిసి పాదయాత్రను ఆత్మకూర్, ఆత్మనగర్, రామలచ్చక్కపేట, జగ్గాసాగర్, వెల్లుల్ల వరకు జరిగింది. ఇట్టి పాదయాత్రలో భాగంగా ఊరు ఊరిలో ఉన్న అంబేద్కర్, మహాత్మ గాంధీ, వివేకానంద స్వామి విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ పాదయాత్రలో కాంగ్రెస్‌నాయకులు కళ్యాణ్, శంకర్‌రెడ్డి, జగన్‌రెడ్డి, కొప్పుల నర్సారెడ్డి, చల్ల, నందయ్య, భూమరెడ్డి, మైపాల్‌రెడ్డి, అనంతరెడ్డి ముత్యంరెడ్డి, గడ్డం మైపాల్‌రెడ్డి, మారు రాజురెడ్డి, గడ్డం లక్పతిరెడ్డి, ఆనంద్‌రెడ్డి, నారాయణరెడ్డి, సందీప్‌గౌడ్, పాల్గొన్నారు.

# బొగ్గు రవాణాలో స్థానికులకు అవకాశం కల్పించాలి

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలంలోని అడ్రియాల్ లాంగ్‌వాల్ ప్రాజెక్టునుండి బొగ్గు రవాణా చేయటానికి స్థానికులకు అవకాశం కల్పించాలని డివిజన్ లారీ అసోషియేషన్ నాయకులు ఆదివారం జిఎం శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. స్థానికులకు బొగ్గు రవాణా కల్పిస్తే చాలా మంది స్థానికులకు ఉపాధిదొరుకుతుందని వారు కోరారు. స్థానిక బొగ్గుగనుల ద్వార స్థానిక యువతకు అవకాశాలు కల్పించాలని వారు కోరారు.



# దేశంలో రాష్ట్రంలో పతనం అంచున కాంగ్రెస్ పార్టీ

### - జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త

స్వాతంత్ర్యం సాధించి 75 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా వజ్రోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం టిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర ంలో నిర్వహించిన జాతీయసమైక్యతా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గాందీచౌక్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅథితిగా పాల్గొన్న జడ్పీచైర్మన్ పుట్ట మధు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పతనావస్థలో ఉందని మహాత్మాగాంధీ మాటలు వినకపోవటంతోనే నేడు కాంగెస్ నాయకులు ఈడీ ముందు విచారణకు హాజరుకావల్సివస్తుందన్నారు. మంథని నియోజకవర్గంలో 40సంవత్సరాలు ఒకే కుటుంబం అధికారంలో ఉందని ఇక్కడ బహుజనులకు అధికారం వచ్చినపుడే మంథనిలో నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లవుతుందన్నారు. ప్రజలు నాలుగేళ్ల పాలనపైన ప్రశ్నించటం కాదని నలభైఏండ్ల పాలకులను ప్రశ్నించాలన్నారు. ఏవిషయంపైనైన చర్చించి చరిత్ర తెలుసుకుంటనే చరిత్ర సృష్టించటం సాధ్యమవుతుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిననాటినుండి నేటి వరకు మంథని నియోజకవర్గంలో జరిగిన ప్రతి విషయంపైన చర్చజరగాలని దేశంలో కాంగ్రెస్ పార్టీకి ఏగతి పట్టిందో మంథనిలో అదే పరిస్తితి ఏర్పడుతుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి కాంగ్రెస్ పార్టీ మహానీయులను అవమానపరుస్తునే ఉన్నారని ఇదేవిధంగా మంథనిలో గాంధీవిగ్రహం విషయంలో జరిగిందన్నారు. మంథని నుండి 4సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన పివి నరసింహారావు దేశానికి ప్రధానిగా ఉండి చేపట్టిన సంస్కరణలు నేటికి ఆదర్శంగా ఉన్నాయన్నారు. అలాంటి వ్యక్తికి కూడ కాంగ్రెస్ పార్టీ అవమానాలకు గురిచేసిందన్నారు. సోషల్‌మీడియాలో అవసరం ఉన్న చర్చ జరగటం లేదని అనవసర విషయాలపైన చర్చజరుగుతుందన్నారు. రాబోయే కాలంలో మంథని నియోజకవర్గంలో బహుజనులకే అధికారం వస్తుందన్నారు. టిఆర్ఎస్ యువజన ఇంఛార్జీ భూపెల్లి రాజు ఆద్వర్యంలో జరిగి ఈ సమావేశంలో భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి, మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్‌తో పాటు నియోజకవర్గంలోని టిఆర్ఎస్ ప్రజాప్రతినిదులు, నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నాయకుల త్యాగాలను ప్రజలకు వివరించాలి

### - పాదయాత్రలో పాల్గొన్న ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు

మంథని రూరల్ - ప్రభాతవార్త

స్వాతంత్ర్యం సాధించిన తరువాత 75 సంవత్సరాల కాలంలో దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిన కాంగ్రెస్‌పార్టీ గురించి దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన నాయకుల గురించి ప్రతి ఒక్కరికి తెలిసేవిధంగా కార్యకర్తలు ప్రజలకు వివరించాలని ఏఐసిసి జాతీయ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. ఆజాదీకా గౌరవ్ యాత్రలో భాగంగా ఆదివారం మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి నుండి మంథని వరకు ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గంగాపురి గ్రామంలో మాట్లాడులూ కాంగ్రెస్ కార్యకర్తలు కరుడు గట్టన సైనికుల్లా పనిచేయాలని అధికారంలో ఉన్న వారు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. ఆజాదీకా గౌరవ్ యాత్రలో భాగంగా మంథని మండలంలో నిర్వహించిన పాదయాత్ర ద్వార ప్రజలను చైతన్యవంతుల్ని చేసిన కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా గంగాపురి నుండి మంథని వరకు నిర్వహించిన పాదయాత్రలో మంథని డివిజన్‌లోని నాలుగు మండలాలనుండి వందలాది మంది కార్యకర్తలు తరలిరావటంతో పాదయాత్రతో గంటల కొద్ది వాహనాలు నిలిచిపోయాయి. గంగాపురి నుండి మంథని పట్టణంలోని శ్రీపాదచౌక్, అంబేద్కర్ చౌక్, గాంధీచౌక్ మీదుగా చౌరస్తాకు పాదయాత్ర నిర్వహించారు. శ్రీధర్‌బాబుతో పాటు అనేక మంది మహిళలు, యువకులు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, డిసిసి అదికార ప్రతినిధి ఇనుముల సతీష్, టిపిసిసి కిసాన్‌సెల్ కోఆర్డినేటర్ శశిభూషణ్‌కాచే, డిసిసి మహిళా కార్యదర్శి అయేషాతిమా, సీనియర్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, జంజర్ల శేఖర్, ఆజీంఖాన్, మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమసురేశ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మూల సరోజన, లైశెట్టి రజిత, పోలు రజిత, పేరవేన లింగయ్యయాదవ్, చొప్పరి సదానందం, తొట చంద్రయ్య, బిసిసెల్ ఇంఛార్జీ బండారి ప్రసాద్, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, పోలు శివ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, అలీం, ముస్కుల సురేందర్‌రెడ్డి, కుడుదుల వెంకన్న, ఆరెల్లి కిరణ్‌గౌడ్, ఇందారపు అనిల్‌తో పాటు మంథని డివిజన్‌లోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



## వజ్రోత్సవ బైక్ ర్యాలీ

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



75వ స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాల సందర్భంగా ఆదివారము కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఉషన్నపల్లి గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు తమ ద్విచక్ర వాహనాలకు జాతీయం జెండాను పట్టుకొని బైక్ ర్యాలీ జరిపి తమ దేశభక్తిని చాటుకున్నారు. అదేవిధంగా కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని సాయిరాం ఫీలింగ్స్ యజమాని కూస రజిత సురేష్ చేతుల మీదుగా సుమారు 200 మందికి ఉచితంగా జాతీయ జెండాను అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు కూసరాజు,పెండ్లి శ్రీనివాస్, ముస్కు సంపత్, తిరుపతి, పెల్లి శ్రీకాంత్,కిట్టు సాయిరాం,ఫిలింగ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లికావడం లేదని మనస్థాపంతో ఉరివేసుకొని యువకుడు మృతి

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రానికి చెందిన రెడ్డి మల్ల అక్షయ్ 28 అనే యువకుడు పెళ్లికావడం లేదనే మనస్థాపంతో శనివారం ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందినట్లు జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం జూలపల్లి మండల కేంద్రానికి చెందిన రెడ్డి మల్ల లలిత భర్త రాయలింగు 25 సంవత్సరాల క్రితం చనిపోవడంతో కొడుకుతో జూలపల్లిలో కూలిపనిచేస్తూ నివసిస్తుంది. కొడుకు పదిరోజుల నుండి తనకు పెళ్లి కావడం లేదని చుట్టుపక్కల వాళ్లతో చెబుతుండేవాడని మనశ్శాంతి కోసం లలిత వాళ్ళ అక్క కూతరు మల్లాపూర్ పంపించగా శనివారం కొడుకును తీసుకొద్దామని మల్లాపూర్‌కు వెళ్లి తిరుగు ప్రయాణంలో తల్లిని మంచిర్యాల్ బస్సు ఎక్కించి జూలపల్లి ఇంటికి వచ్చి ఇంట్లోనే ఉరి వేసుకుని చనిపోయినట్లు ఎస్సై తెలిపారు. తల్లి లలిత ఫిర్యాదు మేరకు కేసు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు.

## వీఆర్ఏల సమ్మెకు మద్దతు ప్రకటించిన బిజెపి నాయకులు

ఎలిగేడు,ప్రభాతవార్త :




21 రోజులుగా తమ సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తున్న వీఆర్ఏలకు ఆదివారం ఎలిగేడు మండల బిజెపి నాయకులు మద్దతు ప్రకటించి సమ్మెలో కూర్చున్నారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేసి అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ అడ్డగుంట శ్రీనివాస్‌గౌడ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కోదాటి వెంకట్ రమణారావు, ఉపాధ్యాక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ప్రచార కార్యదర్శి మెండ సాగర్,బీజేవైఎం మండల ఉపాధ్యాక్షుడు రాకేష్‌లు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో శాంతయ్య మృతి

కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని దూలూర్ గ్రామానికి చెందిన శాంతయ్య (60)అనే వృద్ధుడు విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం ఇంట్లో కరెంట పని చేస్తున్న సమయంలో విద్యుత్‌షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు వివరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ తిరుపతికి మిత్రుల సన్మానం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :




కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కాల్వశ్రీరాంపూర్ మండలం కునారం గ్రామానికి చెందిన కానిస్టేబుల్ కొండేటి తిరుపతి,హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందిన శుభ సందర్భంగా వారి బాల్య స్నేహితులు ఆదివారం శాలువాతో సత్కరించి,మెమోంటోని బహుకరించారు. తమ మిత్రుడు ఇంకా ఉన్నత హోదా పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాల్వశ్రీరాంపూర్ ఎంపిపి నూనేటి సంపత్ యాదవ్, పులి జనార్ధన్,కరబూజ రవికుమార్, యండి రజియుద్దీన్, కనవేన కుమార్‌స్వామి, చింతల రాజు,సందనవేన కుమారస్వామి, గాదె రమేష్ పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్ నిర్వహించిన బిజెపి నాయకులు

ఎలిగేడు,ప్రభాతవార్త :

స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వజ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం ఎలిగేడు మండలం ధూళికట్ట అంబేద్కర్ విగ్రహం వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాన్ని కడిగి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోదాటి వెంకటరమణరావు, చౌదరి తిరుపతియాదవ్,మొండే సాగర్,బత్తిని శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

సుల్తానాబాద్,ప్రభాతవార్త :

మండలంలోని గర్రెపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై ఎస్సై ఉపేందర్ రావు ఆధ్వర్యంలో పోలీసులు దాడులు జరిపి పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి అదుపులోకి తీసుకున్నారు. పేకాటరాయుళ్ల నుంచి 6720 రూపాయల నగదును, ఐదు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఉపేందర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా జూదం పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. పేకాట ఆడుతున్న జెట్టి,ఆవుల సంపత్, పసెడ్ల కుమార్, గాజుల కుమార్, మద్దెల సుధాకర్‌లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## 16న సామూహిక జాతీయ గీతాలాపన

కోరుట్ల, ప్రభాతవార్త



స్వతంత్ర భారత వజ్రోత్సవాలు కార్యక్రమంలో ఈ నెల 16న ఉదయం 11.30 సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం మున్సిపల్, పోలీసు శాఖ సంయుక్త నిర్వాహణలో నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుట్ల సీఐ రాజశేఖర్‌రాజు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో ప్రభుత్వ అధికారులచే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో 20సెంటర్‌లలో 20డీజేలతో కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్, సీఐ రాజశేఖర్‌రాజు, ఎస్సైలు సతీష్, శ్యామ్‌రాజ్, ఎంఈఓ నరేశం, డిప్యూటీ డీఈఈ అభినయ్, మేనేజర్ శ్రీనివాస్, పీఈటీ, పోలీసు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

75వ స్వాతంత్ర్య దినోత్సవం, వజ్రోత్సవాలో ్ల భాగంగా వృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు చెన్న విశ్వనాథం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. స్వాతంత్ర్యం ఎంతో మంది త్యాగధనుల త్యాగాలే ఈ వజ్రోత్సవాలు మనం జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు రాచకొండ పెద్దదేవయ్య, శికారీ గంగాధర్, రాదం అశోక్, రాస భూమయ్య, అబ్దుల్ సత్తార్, జాగిలం భూమయ్య, సుతారి రాములు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 18న భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరుగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జెఎన్.వెంకట్ అన్నారు. స్థానిక కావేరి గార్డెన్‌లో బీజేపీ పట్టణాధ్యక్షుడు చిరుమల్ల ధనుంజయ్ ఆధ్వర్యంలో సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ సూచనల మేరకు ప్రతి బూత్ నుండి పెద్ద ఎత్తున ప్రజలు, యువతను సభకు తరలించాలని, అంతాకలిసి సభను విజయవంతం చేయాలని, శక్తి కేంద్రాల ఇంచార్జీలకు, బూత్ కమిటీ అధ్యక్షులకు, వార్డు ఇంచార్జీలకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్‌గౌడ్, కౌన్సిలర్ మాడవేని నరేష్, మొలుమూరి అలేఖ్యారాజమురళి, కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బింగి వెంకటేష్, మాజీ అధ్యక్షులు తిరుమలవాసు, కలాల సాయిచంద్, సాడిగె మహేష్, పద్మారాణి, స్వప్న, ప్రవీణ్‌సింగ్, వాజిద్, అక్మల్, అశోక్, శ్రీనివాస్, ఉదయ్, రాజేందర్, దుర్గా ప్రసాద్, మహేష్, నారాయణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షునిగా వెంకటేష్‌గౌడ్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా చైర్మెన్‌గా కోరుట్ల నియోజకవర్గానికి చెందిన గడ్డం వెంకటేష్‌గౌడ్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో నియమాక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఓబీసీలను సంఘటితం చేసి, చైతన్యపరిచి, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తన నియమాకానికి సమకరించి పీసీసీ అధ్యక్షుడు



రేవంత్‌రెడ్డి, మాజీమంత్రి, ఎమెల్సీ జీవన్‌రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీగౌడ్, డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మెన్ నూతి శ్రీకాంత్, జువ్వాడి నరిసంగరావు, కల్వకుంట్ల సుజిత్‌రావు, కొమొరెడ్డి రాములులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# హర్ ఘర్ తిరంగా అభియాన్ యాత్ర

**గోదావరిఖని, ప్రభాతవార్త:** భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు బిజెపి రాష్ట్ర నాయకులు కౌశిక లత హరి ఆధ్వర్యంలో జరిగిన హర్ ఘర్ తిరంగా అభియాన్ యాత్ర గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుంచి మొదలు కొని మేదరీ బస్తీ, కల్యాణ్ నగర్, లక్ష్మీనగర్, అశోక్ నగర్ వీధుల గుండా కొనసాగింది. కార్యక్రమంలో బిజెపి నాయకులు పి.మల్లికార్జున్, దుబాసి మల్లేష్, రాచకొండ కోటేశ్వర్లు, మహావతి రామన్న, పెద్దపల్లి రవీందర్, సుల్వ లక్ష్మీనర్సయ్య, పెద్దపల్లి రవీందర్, సాగుల రాంబాబు, పున్నమి శశి కుమార్, శ్రీనివాస్ యాదవ్, షాడవేణి రాజు, సునీల్, నిమ్మరాజుల రవి, తోడేటి రవి కుమార్, నెరవెట్ల సతీష్, కల్యాణ్, మల్లిపూడి ప్రతాప్ రాజు, మేకల మల్లేష్, సతీష్, ఉమా శంకర్, మేకల శ్రీనాథ్ తదితరులున్నారు.



# ప్రజలకిచ్చిన హామీలను విస్మరించిన పాలకులు

**- పాదయాత్రలో టిఆర్ఎస్, బిజెపిలపై ప్రజల ఏకరువు**
**- ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ - మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్**



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆరు రోజులుగా పార్లమెంట్ పరిధిలో చేపడుతున్న పాదయాత్రలో పాలక ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, ఇచ్చిన హామీలపైనే ఏకరువు పెడుతున్నారని తెలిపారు. పాదయాత్రలో భాగంగా 6వ రోజు కరీంనగర్ జిల్లా కేంద్రానికి మాజీ పొన్నం పాదయాత్ర చేరుకోగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వస్తే నల్లధనం తీసుకొచ్చి పేదల అకౌంట్‌లో 15 లక్షలు జమ చేస్తామన్న ప్రధాని మోడీ నిత్యావసరాలు, ఇంధన ధరలు పెంచి ఎనిమిదేళ్లలో ప్రజల నుంచే 15 లక్షల దోపిడీ చేశారని విమర్శించారు. నరేంద్ర మోడీ, సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలు నెరవేరడం లేదంటూ ప్రజలు వాపోయారని అన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇల్లు, వర్షాలు పడితే జలమయమవుతున్న గృహాలు, ధాన్యం కొనుగోలులో దోపిడీపై పట్టించుకున్నవారే కరువయ్యారన్నారు. సిరిసిల్ల టెక్స్‌టైల్ రంగంలో పవర్‌లూమ్స్ మూతపడుతున్నాయని పేర్కొన్నారు. కుటీర పరిశ్రమలు అభివృద్ధి చేయాల్సిందిపోయి బతుకమ్మ చీరలకు పరిమితమవడంతో సిరిసిల్ల నేతన్నలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజల పక్షాన పోరాడుతుంటే కాంగ్రెస్ నేతలపై కక్షసాధింపు చర్యగా ఈడీతో వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. గంభీరావుపేటలో ఎగువ మానేరు పూర్తికాకపోవడంతో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారన్నారు. వేములవాడ దేవాలయ అభివృద్ధికి ప్రతి ఏడాది రూ.100 కోట్లు ఇస్తామన్న హామీ ఇంకా నెరవేర్చడం లేదన్నారు. సిరిసిల్ల ముంపు గ్రామాలకు సంబంధించిన అంశాలను కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెడతామన్నారు. హిందూగాళ్లు బొందుగాళ్ల అన్న ఒకే మాటతో గెలిచిన ఎంపి బండి సంజయ్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలి హైదరాబాద్ భాగ్యలక్ష్మి టెంపుల్ చుట్టూ తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల సమస్యలకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి, టిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు మేడిపల్లి సత్యం, కాంగ్రెస్ నాయకులున్నారు.

# సర్పంచ్ రామగిరి లావణ్యకు ఝాన్సీ లక్ష్మి భాయి అవార్డు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త** ముస్త్యాల సర్పంచ్ రామగిరి లావణ్య ఝాన్సీ లక్ష్మి భాయి అవార్డు అందుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల నుంచి అవార్డుల కార్యక్రమాలు హైదరాబాద్‌లో చేపట్టారు. జాతీయ స్వాతంత్ర సేవా రత్న పురస్కారాలు ఎపి 24 న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వాతంత్ర సమరయోధుల జయంతి, వర్ధంతులు చేయటం ద్వారా ఎన్నో సేవా కార్యక్రమలు చేయడం, అతి పిన్న వయస్సులోనే భారత స్వాతంత్ర సమరయోధుల కోసం తెలుసుకొని సుమారు 500 మంది స్వాతంత్ర సమరయోధుల జయంతి, వర్ధంతులను నిర్వహించడం ద్వారా ఎంపికయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్యకు ఝాన్సీ లక్ష్మి భాయి అవార్డు అందజేసి పూమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఫిలీం డైరెక్టర్ సముద్ర, ఫిలీం అర్టిస్ట్ నరేష్ రాజ్, ఫిలీం ఆర్టిస్ట్ లక్కీశ్రీ, లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా సెక్రటరీ బుచ్చేశ్వర్ రావు తదితరులున్నారు.



# త్యాగదానుల ఆశయాలకు ప్రతిభింబం వజ్రోత్సవాలు

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి**

**చొప్పదండి ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఉన్న ఆజాది కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వజ్రోత్సవాలు రాష్ట్రంలోని సిఎం కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో



నేడుతెలంగాణలో ప్రతి ప్రాంతంలో మువ్వన్నెల జెండా రెపరెప లాడుతూత్రివర్ణ పతాక శోభితం కళ కళ లాడుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డిపేర్కొన్నారు. ఈ మేరకు అజాది కా అమృత్ మహోత్సవములో బాగంగా ఆదివారం చొప్పదండి నియోజక వర్గ కేంద్రంలో కళాకారులతో డప్పు చప్పుళ్లతో చెపట్టిన ర్యాలీని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమైఖ్యతకు ఈ ఉత్సవాలు నలుదిశల వ్యాపింపచేస్తున్నాయని అన్నారు. ప్రజలు ఇంటింటి పరిదిలో పండగ వాతావరణం చేసుకుంటున్నారని ఇది దేశానికి ఎంతో శుభ పరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, వైస్‌చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, ఎంపిపి చిలుక రవీందర్, విండో చైర్మెన్ వెల్మమల్లారెడ్డి, మార్కెట్ మాజీ చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, వైస్ చైర్మెన్ కొత్తగంగారెడ్డి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, మాడూరి శ్రీనివాస్, కొత్తూరి మహేష్, మహేశుని సంధ్యమల్లేశం,నలమాచు జ్యోతి రామకృష్ణ, చేపూరి హేమ సత్యనారాయణ, కొత్తూరి స్వతంత్రబారతి నరేష్, పెరుమాండ్ల మానస గంగయ్య, గడ్డం చుక్కారెడ్డి, గుడిపాటి వెంకటరమణారెడ్డి, బత్తిని సంపత్, ఎండి జహీర్, శ్రీదర్, నరేష్, రావణ్, బీసవేణి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టు వేడుకలకు ముస్తాబు

**- నిఘా నీడలో పరేడ్ గ్రౌండ్**



కరీంనగర్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ పర్యవేక్షణలో పరేడ్ గ్రౌండ్ నిఘా నీడలో ఉంది. ఆదివారం జాగిలాలు, బాంబుస్క్వాడ్ బృందాలతో అన్నిచోట్ల మైదానాన్ని తనిఖీలు నిర్వహించారు. నిఘా హెచ్చరికలు ఉండడంతో పోలీసు అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. రెవెన్యూ యంత్రాంగం ఏర్పాట్లను, ప్రోటోకాల్‌ను చేసింది. సోమవారం ఉదయం 10.30 గంటలకు రాష్ట్ర బిసి, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ జాతీయ జెండా ఆవిష్కరించనున్నారు. పోలీసుల గౌరవవందనం అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి ప్రసంసాపత్రాలు,ఆస్తుల పంపిణీ,మెమెంటోలు అందజేయనున్నారు. వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన స్టాళ్ల పరిశీలన, శకటాల ప్రదర్శనను మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారులు పరిశీలించనున్నారు. వేడుకలను తిలకించేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బారికేడ్లను ఏర్పాట్లు చేశారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు చర్యలు చేపట్టారు. అతిథుల కోసం ప్రత్యేకంగా వేదికను పూలమాలతో అలంకరిస్తున్నారు. సందర్శకుల కోసం షామియానాలు ఏర్పాటు చేశారు.



# మిరిమిట్లు గొలిపేలా బాణాసంచా ప్రదర్శన

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి 8 గంటలకు అంబేద్కర్ స్టేడియం మైదానంలో ఏర్పాటు చేసిన బాణసంచా ప్రదర్శనను క్రీడా పాఠశాల విధ్యార్థులు తిలకించారు. బాణాసంచా ప్రదర్శన మిరిమిట్లు గొలిపేలా సాగింది. వివిధ రంగులతో కూడిన తారాజువ్వలు పట్టణ ప్రజలను కనువిందు చేశాయి. కార్యక్రమంలో సిపి సత్యనారాయణ, అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్‌లాల్, అదనపు కమిషనర్ శ్రీనివాస్, డిసిపి చంద్రమోహన్, ఏసిపి తుల శ్రీనివాస్, ఆర్డీవో ఆనంద్‌కుమార్, మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర రావు జిల్లా అగ్నిమాపక అధికారి వెంకన్న, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి రాజవీరు, తహసీల్దార్ సుధాకర్, డిప్యూటీ తహసీల్దార్లు, విధ్యార్థులు తదితరులున్నారు.



## పేదల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్

### - ఎంపీపీ పడగల మానస, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ప్రజాప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పడగల మానస, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డిలు మాట్లాడుతూ గ్రామాల్లో 9 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద వచ్చిన చెక్కులు మొత్తం నాలుగు లక్షల ఏడు వేల రూపాయలను అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు పేదల పక్షపాతి అని తెలిపారు. అనంతరం చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల రవీందర్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, టిఆర్ ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొండలరావు, ఎంపిటిసి నలువాల రేణుక జలంధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కోగిలంచ బ్రహ్మం, మండల ఫ్యాక్స్ డైరెక్టర్ ఉమ్మారెడ్డి సత్తిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు అవధూత మహేందర్, యూత్ ఆర్గనైజేషన్ మొగిలి రమేష్, మండల సోషల్ మీడియా ఉపాధ్యక్షులు నెల్లుట్ల మహేష్, మాజీ గ్రామ అధ్యక్షులు నాయిని కమలా మకర్‌రావు, వేల్పుల రాజు, వార్డు మెంబర్ పలుమార్ల శ్రీకాంత్, మల్లేశం, బాబు, ప్రభాకర్‌రావు, బిఎండి ఫిరోజ్‌ఖాన్, రంజిత్‌రెడ్డి, సోమిరెడ్డి, మహేష్, సాయి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న బీజేవైయం మండల ప్రధాన కార్యదర్శి

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని మంగళగడ్డ హనుమాన్ దేవాలయం వద్ద అంధుడైన రాజు హైవే రోడ్డు ఇవతలి నుండి అవతలి వైపుకు దాటుతున్న క్రమంలో ఒక్కసారిగా వాహనాల రద్దీ పెరగడంతో కళ్లు కనిపించని తను ఎటు వెళ్ళాలో తెలియక రోడ్డు మధ్యలో నిలబడిపోయాడు. నిస్సహాయ స్థితిలో ప్రమాదకర పరిస్థితిలో రోడ్డుపై నిలబడిపోయిన రాజును అటువైపుగా వెళ్తున్న బీజేవైయం మండల ప్రధాన కార్యదర్శి పెంజర్ల కళ్యాణ్ గమనించి రోడ్డుపై రద్దీ తగ్గే వరకు రాజు పక్కనే నిలబడి వేచివుండి, అతని చేయి పట్టుకొని రోడ్డు దాటించాడు. ఈ సందర్భంగా అంధుడైన రాజు కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలుపగా అటువైపుగా వెళ్తున్న వాహనదారులు కళ్యాణ్‌ను అభినందించారు.



## రాజస్థాన్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ర్యాలీ

*వేములవాడ, ప్రభాతవార్త:*

భారత స్వాతంత్ర 75 సంవత్సరాల వజ్రోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం వేములవాడ పట్టణంలో రాజస్థాన్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ర్యాలీ చేపట్టారు. తెలంగాణ చౌక్ నుండి బ్రిడ్జి వరకు జెండాలు చేతబట్టి నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముప్పిడి శ్రీనివాస్, అన్నారం శ్రీనివాస్, గడ్డమీది శ్రీనివాస్, సుమంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సంగ స్వామి యాదవ్, రాజస్థాన్ సభ్యులు రాంలాల్, అర్జున్‌సింగ్, దేవేందర్, ఉదయ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## మన చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా జెండా పండుగ

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ పట్టణంలోని మన చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా ఆదివారం జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ చేపట్టారు. రాజన్న ఆలయం నుండి తిప్పాపూర్ బ్రిడ్జి, కోరుట్ల బస్టాండ్ వరకు ర్యాలీగా దేశభక్తి నినాదాలతో బైక్ ర్యాలీ తీస్తూ దేశభక్తిని చాటారు. ఆలయ పరిసర ప్రాంతాలు స్వతంత్ర నినాదాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో మన చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు మోటూరి మధు, గజ్జెల రాజశేఖర్, కట్ట శ్రీనివాస్, కొమురవెల్లి శివుడు, లాల నర్సింగం, కూర శేఖర్, కర్ల శేఖర్, కటుకం వెంకటేశం, లాల దేవయ్య, మురంశెట్టి శ్రీను, పల్లూరి శ్రీను, లింగంపెల్లి రాజయ్య, మేడిచెలిమెల తిరుపతి, జోగం శంకర్, ఆలీం, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా బాలమల్లుపల్లెలో కబడ్డీ పోటీలు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని బాలమల్లుపల్లె గ్రామంలో 75వ భారత స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా సర్పంచ్ కస్తూరి లత తిరుపతిరెడ్డిల ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కబడ్డీ పోటీల్లో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు భారత స్వతంత్ర వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతిఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.



## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

*వేములవాడ, ప్రభాతవార్త :*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. భక్తులతో ఆలయ ప్రాంగణాలన్నీ కిటకిటలాడాయి. భక్తులు మొక్కులు తీర్చుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. దాదాపు 30 వేల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో రమాదేవి సూచనలతో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



## జాతీయ స్థాయి ప్రాజెక్టులో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు

*వేములవాడ, ప్రభాతవార్త :*

జాతీయ స్థాయి ప్రాజెక్టుల అధ్యయనంలో అగ్రహారం శ్రీరాజరాజేశ్వర పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాల్గొనడం హర్షణీయమని కళాశాల



ప్రిన్సిపాల్ రాజగోపాల్ అన్నారు. ఆజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా న్యూ ఢిల్లీకి సంబంధించిన అఖిల భారత సాంకేతిక విద్యా మండలి, గృహ పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖలు సంయుక్తంగా మిషన్ అమృత్ సరోవర్ జల్ దరోహర్ సంరక్షణ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 300ల జల వనరుల పరిశీలన సంరక్షణకు పునరుజ్జీవన చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో వేములవాడ శ్రీరాజరాజేశ్వర పాలిటెక్నిక్ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలోని ఫైనలియర్ విద్యార్థులు సిరిసిల్ల కొత్త చెరువు అధ్యయనాన్ని ఇంటర్న్‌షిప్ ప్రాజెక్టుగా చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు. సిరిసిల్ల వేములవాడ చెరువులకు సంబంధించిన చరిత్ర విస్తీర్ణం, వాటి నాణ్యత, పరివాహక ప్రాంత వివరాలు, చెరువుల కింద సాగు వివరాలు, గత పది సంవత్సరాల్లో విస్తీర్ణంలో వచ్చిన మార్పులు, వర్షాపాతం వివరాలు, నీటి కాలుష్యం కారణాలు, చెరువుల పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలు పునరుజ్జీవనానికి సంబంధించిన పలు సూచనలు సలహాలు చేశారు. జాతీయ ప్రాజెక్టులను విజయవంతంగా అధ్యయనం చేసిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ రాజగోపాల్ సివిల్ శాఖాధిపతి రవికుమార్ వారిని అభినందించారు.

## నంది డెవలపర్స్ సమీపంలో నెమలి మృతి

*వేములవాడ, ప్రభాతవార్త :*



వేములవాడ మండలం సంకెపల్లి శివారులో సాయి నంది డెవలపర్స్ సమీపంలో ఆదివారం జాతీయ పక్షి నెమలి మృతిచెందింది. నంది డెవలపర్స్ వాచ్‌మెన్ అటవీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అధికారులు హుటాహుటిన అక్కడకు చేరుకొని నెమలికి పోస్టుమార్టం నిర్వహించి ఖననం చేశారు. నెమలి గత కొన్ని నెలలుగా తన ముందు పురివిప్పి నాట్యం చేసేదని ఆదివారం నెమలి మృతిచెందడంతో వాచ్‌మెన్ కన్నీరుమున్నీరుగా విలపించారు.

## బండపల్లిలో వైభవంగా స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలు

### - గ్రామపంచాయతీపై అతిపెద్ద బెలూన్

*చందుర్తి, ప్రభాతవార్త :*

75వ స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం గ్రామంలో పెద్దఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలను చేతబూని నినాదాలు చేస్తూ సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంపై స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలకు సంబంధించిన బెలూన్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ న్యాత విజయ జార్జి మాట్లాడుతూ జిల్లాలోనే బండపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంపైన అతిపెద్ద బెలూన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వజ్రోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించడంలో గ్రామస్తుల కృషి ఎంతగానో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# నేటి నుండి మల్యాలలో నిత్య జనగణమన

### -- ముస్తాబైన గ్రామ పంచాయితీ
### -- ప్రతి రోజు జాతీయ గీతాలాపనకు ఏర్పాట్లు పూర్తి
### -- మేజర్ పంచాయితీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్

మల్యాల, (ప్రభాత వార్త):
75వ భారత స్వాతంత్ర్యం వజ్రోత్సవాల సందర్భంగా మల్యాల మేజర్ గ్రామ పంచాయితీ మరో అడుగు ముందుకు వేసింది. వజ్రోత్సవాల్లో భాగంగా పంచాయితీ భవనాన్ని మువ్వన్నెల రంగుల దీపాలతో తల తలలాడి పోతుంది. ఇప్పటికే కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయితీ భవనంలో అడుగుపెట్టగా, స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా సోమవారం నుండి గ్రామంలో నిత్య జనగణమన గీతాలపనకు ఏర్పాట్లు చేసినట్లు మేజర్ పంచాయితీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్ తెలిపారు. ఈ మేరకు గ్రామంలో 12 చోట్ల మైకులను ఏర్పాటు చేసి గ్రామపంచాయితీలో ఉదయం 9 గంటలకు జాతీయ పతాకావిష్కరణతో పాటు జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. జాతీయ గీతాలపన కోసం గ్రామపంచాయితీ, మార్కండేయ గుడి, తెలంగాణ తల్లి విగ్రహం, ఆదర్శ రైతు సంఘం, బ్లాక్ చౌరస్తాల వద్ద సామూహిక జనగణమనకు ఏర్పాట్లు చేసినట్లు, ప్రతి రోజు ఉదయం 9 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములై విజయవంతం చేయాలని సర్పంచ్ సుదర్శన్ కోరారు.



# ప్రభుత్వ పాఠశాలకు సభా వేదిక

### -- జెండా గద్దె నిర్మించిన యువకుడు

మల్యాల, (ప్రభాత వార్త):
స్వంత ఊరులోని ప్రభుత్వ పాఠశాలకు సభా వేదిక తో పాటు జెండా గద్దె నిర్మించి తన ఉదారతను చాటుకున్నాడు ఓ యువకుడు. మల్యాల మండలం రామన్నపేట జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యా కమిటి అధ్యక్షులు కోరుట్ల రవీందర్ పాఠశాలలో సభా వేదికతో పాటు జెండా గద్దె నిర్మాణానికి సహకరించాల్సిందిగా రామన్నపేట గ్రామానికి చెందిన బొడిగ సురేష్ గౌడ్‌ని కోరారు. ఈ మేరకు సురేష్ తన గ్రామ పాఠశాల అభివృద్ధితో పాటు స్వాతంత్ర్య వజ్రోత్సవాల ను ఘనంగా నిర్వహించాలన్న సంకల్పంతో రూ. 30వేల ఖర్చుపెట్టి తన తాత మల్రెడ్డిపల్లి గంగారాం, తండ్రి బొడిగ గంగాధర్ స్మారకార్థం సభా వేదికతో పాటు జెండా గద్దె నిర్మాణం జరిపించారు. పాఠశాలపై మమకారం చూపిన యువకుడికి, విద్యాకమిటి అధ్యక్షులు రవీందర్‌లను, మండల కోఆప్షన్ సెంబర్ అజారుద్దీన్‌తో పాటు కోరుట్ల మహిపాల్, దయ్యాల రవి, ఎదులాపూరం అనిల్ కుమార్ అభినందించారు.



# బిజెపి ఆధ్వర్యంలో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులకు పాలాభిషేకం

జమ్మికుంట, (ప్రభాత వార్త):
ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఆదివారం బిజెపి పట్టణశాఖ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులు మహాత్మగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను శుద్ది చేసి పాలాభిషేకం చేశారు. అనంతరం పూలమాలలతో అలంకరించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ మాట్లాడుతూ.... ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులకు స్మరించుకోవడం సంతోషకరమని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వారి కృషి వల్ల ఈరోజు మనం స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామని, అలాంటి మహనీయుల సేవలు భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్, ఇటికల స్వరూప, ఎదులాపూరం అశోక్, కంకణాల రామారెడ్డి, ఠాగూర్ రాజేష్, కైలాసకోటి గణేష్, తిరుపతి, శ్రీనివాస్, రాజేష్, రావుల శ్రీను, ఠాగూర్ రాకేష్, రవి, తిరుపతయ్య, వీరస్వామి, శ్రీను, మహేందర్, శ్రీధర్, రత్నాకర్, సమ్మయ్య, ప్రవీణ్, వెంకటేష్, సాయికృష్ణ, గాంధీ, కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా భీమన్న

జమ్మికుంట, (ప్రభాత వార్త):
ఆదర్శ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల మండల అధ్యక్షునిగా పైడిపల్లి భీమన్న ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణంలోని విస్‌డమ్ కళాశాలలో ఆర్ఎంపి. పిఎంపి వైద్యుల ముఖ్య సమావేశం నిర్వహించారు. అనంతరం మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా పైడిపల్లి భీమన్న, ఉపాధ్యక్షునిగా మాచనపల్లి గోపి, వేముల అశోక్, ప్రధాన కార్యదర్శిగా రాజేశ్వర్ రావు, కోశాధికారిగా అప్పాల సదానందం, ఎథిక్స్ కమిటి మెంబర్‌గా బిక్షపతి, అధికార ప్రతిని ధిగా భరత్, సహాయ కార్యదర్శిగా సలీం, రమేష్, గౌరవ సలహాదారులుగా దామోదర్, మధుసూదన్, కుమార స్వామి, గౌరవ అధ్యక్షులుగా దేవదాసు, ప్రచార కార్యదర్శిగా రవీంద్రచారిలను ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా భీమన్న మాట్లాడుతూ.... తన నియా మకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృ ద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజమౌళి, తిరుపతి, సంపత్, రవికిషన్, రవి, రాజయ్య, శ్రీనివాస్, గణేష్, హరి, భీమన్న, రాజేందర్, భాషా, రాంబ్రహ్మం, మల్లయ్య, ఆత్మరావు పాల్గొన్నారు.



# వైభవంగా చెన్నకేశవులు జీర్ణోద్ధరణ

జమ్మికుంట, (ప్రభాత వార్త):
చెన్నకేశవులు జీర్ణోద్ధరణ కార్యక్రమం ప్రజల మధ్యలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. జమ్మికుంట పరిధిలోని పాత జమ్మికుంటలో శ్రీ చెన్న కేశవ స్వామి జీర్ణోద్ధరణ కార్యక్రమం వేద పండితులచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు హజరయ్యారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, భోగం సుగుణ సమ్మయ్య( వెంకటేష్ ) కమిటి సభ్యులు రాజేందర్, మహేందర్, భాస్కర్, తిరుపతి, రవీందర్, మధు, తిరుపతి, శ్రీకాంత్, రమణ, మోహన్, కుమార్, శ్రీనివాస్, సునీల్, కాళి కథలు అతిధులు తదితరులు పాల్గొన్నారు.



# దళిత బంధు శకటం ముందు ప్రదర్శనకు అరుదైన అవకాశం లభించిన నర్తన డప్పు కళాబృందం

జమ్మికుంట రూరల్, (ప్రభాత వార్త):
దళిత బంధు శకటం ముందు ప్రదర్శన ఇవ్వడానికి అరుదైన అవకాశం జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన నర్తన డప్పు



కళాబృందానికి అరుదైన అవకాశం లభించింది. ఆగస్టు 15 కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే 75వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా దళిత బంధు శకటం ముందు ప్రదర్శన ఇవ్వడానికి జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన నర్తన డప్పు కళా బృందానికి అరుదైన అవకాశం దక్కడం టీమ్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ నర్తన కళా బృందం 2019లో ప్రపంచ గిన్నిస్ బుక్ రికార్డ్ సృష్టించినది. ఈ డప్పు వాయిద్యకారులచే వినూత్న ప్రదర్శనకు సిద్ధమవుతున్న సందర్భంలో తలకు రుమాల్‌కు బదులు జాతీయ జెండా కలర్స్ వేషాధారణతో వజ్రోత్సవాలు పాల్గొననున్నారు.

# ఆటల పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, (ప్రభాత వార్త):
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులు, యువకులు,



ఆర్‌పిల ఆటల పోటీలను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, టిఆర్ఎస్ నాయకులు దేశిని కోటి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో మండలస్థాయి ఆటల పోటీలు ప్రారంభం

కరీంనగర్ రూరల్, (ప్రభాత వార్త):
75వ స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకలలో భాగంగా కొత్తపల్లి మండల పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తపల్లి మండలంలోని ఎలగందుల గ్రామంలో మండల స్థాయి ఆటల పోటీలను ముఖ్య అతిధిగా విచ్చేసిన కొత్తపల్లి ఎంపిపి పిల్లి శ్రీలత మహేష్ హజరై ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ... ప్రతి ఒక్క పౌరుడు ఈ వజ్రోత్సవ వేడుకలలో పాలుపంచుకోవాలని, ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్గండి షర్మిల ప్రకాష్, ఉప సర్పంచ్ బోనాల నరేష్, ఎంపివో శ్రీనివాస్, సెక్రటరీలు నాగరాజు, అఖిల్, నరేష్, అభినవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ అందజేత

**చొప్పదండి ప్రభాతవార్త:**
పట్టణంలోని వివేకానంద యూత్ క్లబ్ కమిటి సభ్యులు దుంపేటి రాజమల్లు అకాల మరణంతో వారి కుటుంబ సభ్యులను వివేకానంద యూత్



క్లబ్ అధ్యక్షులు దూస రాము ఆధ్వర్యంలో పరామర్శించి వారి కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ క్లబ్‌కు ఆయన చేసిన సేవలను కొనియాడారు. వారి కుటుంబానికి చేదోడు, వాదోడుగా ఉండి వారి కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. అనంతరం వారి కూతురు జ్యోత్స్న పేరుమీద వివేకానంద యూత్ క్లబ్ తరుపున ఇరువై ఐదువేల రూపాయలను బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు దూస రాము, ప్రధాన కార్యదర్శి దండె శ్రీనివాస్, కోశాధికారి సిరిపురం తిరుపతి, ఉపాధ్యాక్షులు గొల్లపెల్లి శ్రావణ్, కస్తూరి వెంకటేశం, మాజీ అధ్యక్షులు తెలుకుంట సత్యనారాయణ, మావురపు నాగయ్య, మంచాల మోహన్, బొద్దుల వెంకటేశం, సభ్యులు వలస లక్ష్మణ్, తదితరులు పాల్గోన్నారు.

## 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త:**
పట్టణంలోని హోలీ షాలోమ్ చర్చి బిషప్ డా.గుండేటి శాంతికుమార్



ఆధ్వర్యంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ర్యాలిని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాన్యులు మొదలుకొని ఎంతోమంది నాయకుల పోరాటం ప్రాణత్యాగం మనకు ఈ స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిందని బిషప్ డా. గుండేటి శాంతికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చేపూరి హేమ సత్యనారాయణ, గంగయ్య, ఆనంద్, మనోజ్, జాన్, యోనా, అనిల్, మధు, సాయి, 300 మంది చర్చి సభ్యులు పాల్గోన్నారు.

## యువ చైతన్య యూత్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**చొప్పదండి ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో యువ చైతన్య యూత్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జక్కుల అనిల్ కుమార్, ఉపాధ్యాక్షులుగా జక్కుల జనార్ధన్, కోశాధికారి జక్కుల రమేష్, ప్రధాన కార్యదర్శిగా జక్కుల అంజయ్య, ఆర్గనైజర్‌గా మెరుగు జనార్దన్, కార్యవర్గ సభ్యులుగా మొగిలిగట్టయ్య, మొగిలి జనార్దన్, మెరుగు సాయిక్రిష్ణలు ఎన్నికయ్యారు.



## వీఆర్ఏల సమ్మెకు బీజేపి జిల్లా అధ్యక్షుడి సంఘీభావం.

**ప్రభాతవార్త, ఇల్లందకుంట :**
తమ డిమాండ్ల సాధనకై ఇల్లందకుంట మండల వీఆర్ఏ జేఏసి అధ్యక్షుడు భైరుమల్ల తిరుపతి ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మె 21వ రోజు చేరుకొవడంతో కరీంనగర్



జిల్లా బీజేపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సమ్మె శిబిరానికి చేరుకొని తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 21 రోజులుగా వీఆర్ఏలు సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడం చాలా బాధాకరమని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను అమలు చేసేలా ఉత్తర్వులు జారీ చేసి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ జేఏసి కోచైర్మన్ పంజాల జనార్ధన్, ప్రధాన కార్యదర్శి బైరుమల్ల సంపత్, ముద్రబోయిన రవికుమార్, కోశాధికారి దర్గుల మధుకర్, వీఆర్ఏలు అడిచెర్ల తిరుపతి, బోగం విష్ణువర్ధన్, కనుమల్ల మల్లయ్య, దార కౌసల్య, నేరెళ్ళ అనేష, గూడెపు కవిత, చర్లపల్లి కవిత, మాదాసు రమ, ఎం.డి సర్వర్, గుత్తికొండ లింగయ్య, గుత్తికొండ సంపత్, చింత కొమురయ్య, పర్లపల్లి కనుకయ్య, పెనుకుల రాజమల్లు, భాషవేణి రాజకొమురయ్య, మీనుగు సదానందంలు పాల్గొన్నారు.

## రాచపల్లి గ్రామంలో కొండచిలువ కలకలం.

**ప్రభాతవార్త, ఇల్లందకుంట :**
ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో ఆదివారం సుమారు 8 అడుగుల కొండ చిలువ కెనాల్ కాలువ ద్వారా కొట్టుకు వచ్చి 6వ వార్డ్‌లోని బల్లకుంట దగ్గర మోరీ వద్దకు చేరి వచ్చి పోయో జనాలను చూసి బుసలు కొడుతుండటంతో గమని ంచిన గ్రామ ప్రజలు దానిని నిలువరించే ప్రయత్నంలో భాగం గా చనిపోవడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు.



## మున్సిపల్ కార్యాలయంలో డ్రైడే

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**
జిల్లా కలెక్టర్ రవికుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం డ్రైడే సందర్భంగా 10గం.ల 10ని.లకు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చెత్తచెదారాన్ని తొలగించి కుండీలలోని నిల్వ నీటిని మున్సిపల్ సిబ్బంది తొలగించారు. అనంతరం దోమల నివారణకు మలతిన్ స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో సానిటరి ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్‌రెడ్డి, ముజిబ్, ధర్మేంధర్, నిజాం, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేసిన సర్పంచ్ జితెందర్ గౌడ్

**ప్రభాత వార్త ఇల్లంతకుంట**
ఇల్లంతకుట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో మానకోండూర్ నియోజకవర్గ శాసన సభ్యులు రసమయి బాలకిషన్ సహకరంతో పెద్దలింగాపూర్ గ్రామంలో సర్పంచ్ గోడిశెల జితెందర్ గౌడ్ ఈ రోజు లబ్ధిదారులకు2 లక్షల94 వేల రూపాయల సీఎం రీలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేసినారు లబ్ధిదారులు ఎమ్మెల్యె రసమయి కి సర్పంచ్ జితెందర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కరివెద స్వప్న కర్ణాకర్ రెడ్డి ఉప సర్పంచ్ కుమార్ నాయకులు మీసరగండ్ల అనిల్ కుమార్ ల్యాగల బాగయ్య కరివెద వెంకట రమణరెడ్డి రవిందర్ నర్సయ్య మల్లేశం లచ్చయ్య తదితరులు పాల్గోన్నారు



## వజ్రోత్సవాలలో బాగంగా బాణసంచా పేల్చిన ఎమ్మెల్యే సుంకె

### చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్

**గంగాధర,ప్రభాతవార్త...**
స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో బాగంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు



పిలుపు మేరకు చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ బూర్గుపల్లి గ్రామంలో ఆదివారం బాణసంచా పేల్చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య వచ్చి 75 వసంతాలు వచ్చిన సందర్భంగా ప్రతి ఒక్కరు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగురవేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు శ్రీరాం మధూకర్, గ్రంథాలయసంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, ఆరు మండలాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో శుక్రవారం



లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఇట్టి శిబిరాన్ని సర్పంచ్ నేమూరి లత సత్యనారాయణ లయన్స్‌క్లబ్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. కరీంనగర్ రేకుర్తి వైద్యులు ప్రభాకర్, స్వామిలు సుమారు 316 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 90మందికి ఆపరేషన్ అవసరం కాగా 40 మందిని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. మిగతా వారిని మంగళవారం రోజు ఆపరేషన్ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఏలేటి చిన్నారెడ్డి, సభ్యులు అలిశెట్టి మోహన్, ముత్యంరెడ్డి, తిమ్మని రాములు, శాంతి భూషణ్, జింక శ్రీణివాస్, నాంపల్లి రమేష్, జెడి సుమాన్, నేమూరి సత్యనారాయణ, బొమ్మెన గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## జువ్వాడి కృష్ణారావుపై పోలీసుల జులుం అప్రజాస్వామికం

### -కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి పిలుపు మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో, రాష్ట్రంలో పెంచిన ధరలు వాటి వల్ల సామాన్య ప్రజలు, మధ్య తరగతి ప్రజలు పడుతున్న బాధలు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల దృష్టికి తీసుకెళ్ళె కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలో శాంతి యుతంగా గాంధేయ మార్గంలో ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావుపై పోలీసులు జులుం ప్రదర్శించడం అప్రజాస్వామికమని ఇట్టి జులుంను ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జువ్వాడి కృష్ణారావుపై అమానుషంగా ప్రవరి_ంచిన పోలీస్ ఆధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నగరంలో తిరంగా సైకిల్ ర్యాలీ



**కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:**
భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలలో భాగంగా అల్ఫోర్స్ విద్యాసంస్థలు, జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని తెలంగాణ చౌక్ నుంచి నగరవ్యాప్తంగా తిరంగా సైకిల్ ర్యాలీని నిర్వహించారు. కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి జిల్లా ప్రతినిధులతో కలిసి సైకిల్ ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి పౌరుడు దేశం కోసం, దేశ అభివృద్ధి కోసం చేయూతనివ్వాలని, పోరాటయోధులు నిర్దేశించబడిన నియమనిబంధనలు పాటించి దేశ అభివృద్ధికి పాటుపడి ఆదర్శంగా నిలవాలన్నారు. దేశ నాయకులకు ఘన నివాళిగా తిరంగా సైకిల్ ర్యాలీని నిర్వహించినట్లు తెలిపారు. అదే విధంగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సైక్లింగ్ క్రీడాకారులకు జిల్లా స్థాయి ఎంపిక పోటీలను అండర్ 14, 16, 18, 23 సంవత్సరాల బాలబాలికలకు స్థానిక శాతవాహన విశ్వవిద్యాలయంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు త్వరలో కరీంనగర్ జిల్లా వేదికగా నిర్వహించబడే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. విచ్చేసిన క్రీడారంగ ప్రతినిధులకు, క్రీడాకారులకు టిఆర్ఎస్ నాయకుడు కోల ప్రశాంత్ ఆధ్వర్యంలో రాగి జావ, కోడిగుడ్లు, మొలకలు, అరటిపండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు ఇ.రమేశ్, వి.జగదీశ్వరాచారి, తిరుపతిరెడ్డి, ఎస్‌జిఎఫ్ ప్రతినిధులు శంకరయ్య, రవి తదితరులున్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులు
## దేశానికి సేవలు మరువలేనివి



**కరీంనగర్ ముకరంపుర, ప్రభాతవార్త:**
స్వాతంత్ర్య సమరయోధులు దేశానికి సేవలు మరువలేనివని కరీంనగర్ బిజెపి నార్త్‌జోన్ అధ్యక్షుడు పాదం శివరాజ్ అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా ఆదివారం స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూలతో అలంకరించారు. ఈ సంధర్బంగా పాదం శివరాజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆజాదీకా అమృత్ మహోత్సవం కార్యక్రమాల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తయిన సంధర్బంగా అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకోవడం కోసమే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయడం అందరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్ కొలగాని శ్రీనివాస్, కటకం లోకేష్, ఎన్నం శ్రీనివాస్, చాడ ఆనంద్, జక్కుల నిఖిల్, పైడి ప్రసాద్ తదితరులున్నారు.

## మండలస్థాయి ఆటలపోటీలలో వాణీనికేతన్ విద్యార్థుల ప్రతిభ

**ప్రభాత వార్త ఇల్లంతకుట**
ఇల్లంతకుట మండలం స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని ఇల్లంతకుంటలో నిర్వహించిన మండలస్థాయి బాలుర ఆటలపోటీలలో వాణీనాకేతన్ హైస్కూల్ విద్యార్థులు ఆల్ రౌండ్ ప్రతిభ కనబర్చారు.కబడ్డీ పోటీలో పోత్తూరు జట్టుపై వాణీనికేతన్ జట్టు విజయం సాధించి ప్రథమస్థానంలో నిలిచింది.షాట్ పుట్ లోవాణీనికేతన్ పాఠశాలకు చెందిన నాగపురి నిఖిత్ మేుదటి స్థానంలో నిలిచాడు.వాలీబాల్ పోటిలలో గాలిపెల్లి జట్టుపై విజయం సాధించిన వాణీనికేతన్ హైస్కూల్ జట్టు కప్ కైవసం చేసుకుంది ఈ సందర్భంగా క్రీడాకారులను కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి. ఉపాద్యాయులు శ్రీనివాస్ తిరుపతి రాజు.మల్లేశం రాజు. రఘు. శోభ. అనిత.సుమంగళి రేఖ.మహలక్ష్మి.సౌజన్య.లావణ్య తదితరులు పాల్గొన్నారు



## సీఎండి చేతులమీదు అవార్డును అందుకోనున్నా జక్కుల
### దామోదర్ సేవలకు గుర్తింపుగా అవార్డునివ్వడం ఆనందనీయం:గౌతం

**రామగిరి-ప్రభాతవార్త**
నేడు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కొత్తగూడెంలోని సెంట్రల్ ఫంక్షన్‌హాల్ నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ఆర్జీ3 ఏరియాలోని ఈపీ ఫిట్టర్ కమ్ మెకానికల్ అత్యుతమ ఉద్యోగిగా కొనసాగుతున్న జక్కుల దామోదర్ సింగరేణి సంస్థ సీఎండి నడిమెట్ల శ్రీధర్ చేతుల మీదు అవార్డును అందుకోనున్నారు. ఈ క్రమంలో గుర్తింపు సంఘం ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య ఆనందం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వేళ్ళితే గతంలో రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టులో గ్యాస్‌ను అరికట్టేందుకు కార్బన్‌డైయాక్సైడ్, నైట్రోజన్‌ను బోరు ద్వారా నింపేందుకు మొబైల్ జనరేటర్‌ను అవసరం కాగా దానిని కొత్త జనరేటర్ కొనుగోలు చేయ్యాలంటే సూమారుగా రూ.15 లక్షలపై విలువ మొత్తం పెట్టాల్సి ఉందని దీనిపై స్థాయి అధికారుల పర్మిషన్ కొరకు తర్జన భర్జన పడుతున్న క్రమంలో సంస్థలో పనికి రాకుండా పాడైపోయిన పది సంవత్సరాల క్రితం తెచ్చిన జనరేటర్ పనికి రాదని మూలన పెట్టిన దానిపై అధికారుల సూచనలతో జక్కుల ప్రత్యేక దుష్టి పెట్టి ఒక దగ్గర ఉన్న ఇంజన్ మారో దగ్గర ఉన్న విడిభాగాలను సేకరించి వాటిని పరిశీలించి అధికారుల పర్యవేక్షణలో జక్కుల దామోదర్ మెదడుకు పదును పెట్టి సంస్థలో విద్యుత్ అవసరాలకు యాజమాన్యం కొనుగోలు చేసిన లక్షలపై విలువ గల జనరేటర్‌ను ఆయన ప్రత్యేక శ్రద్ధను కనపర్చి రోజుల పాటు శ్రమించి పూర్తి స్థాయిలో వాడుకలోకి తీసుకుచ్చి దాంతో భారీ స్థాయిలోని విద్యుత్ మోటర్లను కనెక్ట్ చేసి అప్పట్లో నడిపించి సంస్థ నిధులను కాపాడారు. ఈ క్రమంలో ఆయన ప్రత్యేకంగా నిలవడంతో ఆయనకు అప్పట్లోనే స్థానిక ఏరియా అధికారులు పోత్సహంకను అందించి అభినందించారు. అంతే కాకుండా 60 టన్నుల డంపర్ ట్రాన్స్‌మిషన్ టేస్టు బెంచ్ తయారీలో కీలక పాత్రను అలాగే పెడస్టల్ సానిజైటర్ తయారీలో ప్రత్యేక శ్రద్ధను కనపర్చిన అన్ని ఏరియాల్లోని డిపార్ట్‌మెంట్‌లకు పంపించి సంబంధిత అధికారుల ప్రశంసలను ఆర్జీ3 ఏరియాలోని జక్కుల దామోదర్



పొందారని ఈ క్రమంలో ఆయన సేవలను గుర్తించిన యాజమాన్యం 75 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కొత్తగూడెంలోని సెంట్రల్ ఫంక్షన్‌హాల్ నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో సంస్థ సీఎండి చేతులమీదు అవార్డుకు ఆర్జీ3 ఏరియాలోని జక్కుల దామోదర్‌కు ఎంపికవ్వడం ఆనందనీయమని ఇంకా మరెన్నో ఉత్తమ సేవలను సంస్థకు అందించాలని ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య ఆకాక్షించారు.

## పేడేలు,పిహెచ్‌డిల్లో ఏలించు పాలించు

**రామగిరి-ప్రభాతవార్త**
సింగరేణి సంస్థ ఆర్జీ3లోని డిస్పెన్సరీలో పేడేలు,పిహెచ్‌డిల్లో ఏలించు పాలించు అనే నినాదంతో (స్వాలాభంకు) మ్యాట్రిన్ సంబంధిత అధికారులు వ్యహారిస్తున్నారని విమర్శలు గుప్పుమంటున్నాయి. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని గనుల్లో పని చేసే ట్రైనింగ్ కార్మికులకు వివిధ ట్రేడ్ మెన్లకు సీనియర్ కార్మికులకు పేడేలు సరుద్దుబాటు అయ్యకనే ఇవ్వడం జరుగుతుంది, అదే విధంగా పిహెచ్‌డిలు కూడా సీనియర్టీ లిస్టకు సరుద్దుబాటు అయ్యకనే ట్రైనింగ్ కార్మికులకు గానీ తదితర ట్రేడ్ వారికి ఇవ్వడం జరుగుతుంది, కానీ ఆర్జీ3 ఏరియాలోని స్థానిక డిస్పెనర్సీలోని దీనికి విర్దుంగా ట్రైనీ వార్డు అసిసెంట్లకు తదితర ట్రైనీలకు పేడేలు, పిహెచ్‌డిలు సీనియర్ల మాదిరిగా ఇవ్వడమే ఆర్జీ3లో ఏలించు పాలించు అనే నినాదంతో (స్వాలాభంకు) సంబంధిత నిదర్శనంగా భావిచావచ్చా.? అసలే ప్రాణాలకు సంబంధించిన వైద్యా శాఖలో ఇలా ట్రైనీ వార్డు అసిసెంట్లకు ప్రాధాన్యత సీనియర్ల వలే పేడేలు, పిహెచ్‌డిలు ఇస్తూ విధులు నిర్వహించేలా ఏలించు పాలించు అనే నినాదంతో (స్వాలాభంకు) వ్యవహరిస్తే ఎవరైన కార్మికుడు ఆనారోగ్యంతో బాధపడుతూ డిస్పెన్సరీకి వస్తే ఈ ట్రైనీ వార్డు అసిసెంట్లు ఏవిధంగా చికిత్సలు అందిస్తారో సంబంధిత (మ్యాట్రిన్) అధికారులే సమాదానం చేప్పాలని ఏదైనా జరుగుతే దీనికి పూర్తి బాధ్యత ఎవరని పలువురు కార్మికుల నుంచే కాకుండా ఆయా యూనియన్‌లోని నాయకుల నుంచి విమర్శలు గుప్పుమంటున్నాయి. మరి దీనిపై సంబంధి పైస్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి, దీనిపై గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రి డివై ఏసిఎంఓ కిరణ్ రాజ్ కుమార్‌ను సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

## బొగ్గు రవాణాకు స్థానిక లారీలకు అవకాశం కల్పించాలని జీయంకు విన్నపం



**రామగిరి-ప్రభాతవార్త**
అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు నుంచి బొగ్గు రవాణా చెయ్యడంకు స్థానిక లారీలకు అవకాశం కల్పించాలని ఏపిఎ జీయం ఎన్‌వికె. శ్రీనివాస్‌కు మంథని డివిజన్ లారీ అసోసియన్ ఆధ్వర్యంలో వినతి పత్రంను శనివారం రాత్రి విన్నవించినట్లు ఆదివారం ఉదయం పేర్కొన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ నుంచి బొగ్గును రవాణా చెయ్యడంకు స్థాకంగా ఉన్నటువంటి లారీలకు అవకాశం కల్పిస్తే ఇటూ స్థానికంగా లారీ యజమానులకు, అదే విధంగా వాటిపై ఉపాధి పొందుతున్న లారీ డైవర్లకు ఉపాధి దొరుకుతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని స్థానిక మంథని డివిజన్‌లోని లారీలకు అవకాశం కల్పించాలని మంథని డివిజన్ లారీ అసోసియన్ ఆధ్వర్యంలో ఏపిఎ జీయంకు విన్నవించినట్లు ప్రకటనలో తెలిపారు.

## ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి



**సుల్తానాబాద్,ప్రభాతవార్త :**
ఆర్యవైశ్యుల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆర్యవైశ్య మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోలేటి రమేష్ అన్నారు. సుల్తానాబాద్ ఆర్యవైశ్య భవన్లో ఆదివారం నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హజరైన జిల్లా అధ్యక్షుడు కోలేటి రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంగల వెంకటనారాయణలు మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరూ ఐకమత్యంగా ఉంటూ, నూతనంగా ఎన్నికైన కార్యవర్గాలు అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులుగా కొమురవెల్లి రామ్మూర్తి, అధ్యక్షులుగా కొమురవెల్లి భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా పల్ల శ్రీనివాస్, కోశాధికారిగా ఎల్లంకి రాజన్న, పట్టణ మహిళా అధ్యక్షురాలుగా రామిడి హాసిని, ప్రధాన కార్యదర్శిగా కొమురవెల్లి శివలీల, కోశాధికారిగా కొమురవెల్లి వసుధ, పట్టణ యువజన సంఘం అధ్యక్షులుగా శివరాత్రి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా మాదూరి అర్జున్, కోశాధికారిగా చకిలం సురేష్, సుల్తానాబాద్ మండల గౌరవ అధ్యక్షుడిగా కాసం రామన్న, అధ్యక్షులుగా అనగం వెంకటరాజయ్య, ప్రధాన కార్యదర్శిగా దైత వైకుంఠం, కోశాధికారిగా కొమురవెల్లి అంజయ్య, మండల యువజన సంఘం అధ్యక్షులు అల్లంకి హరీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కాసం సత్యనారాయణ, కోశాధికారి నూక రాందాస్ ముఖ్య అతిథులుగా నగునూరి అశోక్, మాదూరి ప్రసాద్, నగునూరి ప్రసాద్, అల్లెంకి లింగమూర్తి, కొమురవెల్లి రాజేందర్, ఒజ్జాల సదానందం, అల్లంకి సత్యనారాయణ, పల్ల సుధాకర్, కొమురవెల్లి కాశిపతి, బజ్జూర్ హరీష్, గుండా సాయి, చిట్టుమల్ల వినయ్, వొల్లాల రాజు, సముద్రాల శ్రావణ్, ఉప్పుల అంజయ్య, సముద్రాల ప్రశాంత్, జూలూరి రాజలింగం, జూలూరి అశోక్, బొల్లం అశోక్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు. ప్రమాణస్వీకారం అంనతరం పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంగల వెంకటనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంచడం జరిగింది. ఇందులో పట్టణ ప్రముఖులు, ఆర్యవైశ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## భాధిత కుటుంబాన్ని పరామర్శించిన వోరగంటీ



ప్రభాత వార్త ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మండలం కందికట్క్రూరు గ్రామానికి చెందిన నాయకుడు బిగుల్ల విజయ్ తల్లి బిగుల్ల లస్మవ్వ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర ఆహారభద్రత కమీషన్ సభ్యులు వోరగంటీ ఆనంద్ వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు టిఆర్ఎస్ కార్యకర్తలు స్తానిక ప్రజాప్రతినిధులు వోరగంటి యువసేన నాయకులు పాల్గోన్నారు.

## భాధిత కుటుంబాలకు ఆర్ధిక సాయం అందించిన

### బిటిర్ పౌండేషన్ ఉపాధ్యక్షులు బోల్లారం ప్రసన్న



ప్రభాతవార్త ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మండలం జంగంరెడ్డిపల్లి గ్రామంలోని మల్లమ్మారి మల్లేశం ఆకస్మీకంగా మరణించగా వారికుటుంబ సభ్యులను ఓదార్చి 50కెజిల బియ్యం బస్తాల సహాయం అందిచారు దాచారం గ్రామం బోటిమిదిపల్లి లో గోడుగు సత్తయ్య ఆకస్మాత్మ్గా చనిపోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రెండు కుటుంబలాకు 50కెజిల బియ్యం అందిచారు బిటిర్ పౌండేషన్ ప్రధాన కార్యదర్శి బండారి రాజు మాట్లాడుతు ఇల్లంతకుంట మండలంలోని అన్ని గ్రామాలలో నిరుపెదలకీ ఏ కష్టం వచ్చిన ఎలాంటి వారికైన బిటిర్ పౌండేషన్ ఆందిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో సుదగోని శ్రీకాంత్ ఎస్.పి రెడ్డి.సాయిప్రసాద్.మామిడి హరీష్ అంతటి వేణ్.గౌరవేణీ.శ్రీనివాస్ మహేందర్ దేవయ్య.బాబు పాల్గోన్నారు

## తాటి చెట్టుపై జాతీయ జెండా



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

భారత వజ్రోత్సవ అజాద్కా అమృత్ మహోత్సవంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని రగుడు ఎల్లమ్మ గుడి వద్ద తటి చెట్టుకి గీత కార్మికుడు జాతీయ జెండా రంగులను వేశారు. చెట్టుపై జెండాను అవిష్కరించారు.

## ఉద్యోగ అవకాశాలకు పెద్ద పీట

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

విద్యార్థులకు నాణ్యమైన విద్యాతో పాటు ఉద్యోగ అవకాశాలకు పెద్ద పీట వేయడం జరుగుతుందని హంసవాహిని డిగ్రీ కళాశాల చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. ఎంఎన్సి కంపెనిలలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అదివారం కళాశాల చైర్మన్ చిక్కాల రామారావు అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు న్యాణమైన విద్యాతో పాటు ఉద్యోగ అవకాశాల కోసం ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కళాశాలల నుండి ప్రతి సంవత్సరం రెండు సార్లు ప్లేస్మెంట్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.ఉద్యోగ ఉపాధి అవకాశాల లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. 20 మంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందడం జరిగిందన్నారు.ప్రిన్సిపల్ నాయిని జగన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

## ధర్మారంలో మండలస్థాయి ఆటల పోటీలు... ప్రారంభించిన ఎంపీపీ



కోనరావుపేట,ప్రభాతవార్త

75వ స్వతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్దామని ఎంపీపీ చంద్రయ్య అన్నారు. ఆదివారం మండలంలోని ధర్మారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దేశానికి స్వతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఊరూర జాతీయ జెండాలను ఎగురవేసి, దేశభక్తి చాటేలా కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాల్లో బాధ్యతగా పాల్గొని దేశభక్తిని ప్రపంచానికి తెలియజేయాలన్నారు. క్రీడలకు టీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందనీ, అందులో భాగంగా ఊరికొక్క క్రీడా మైదానం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.క్రీడకారుకులకు ప్రోత్సహించడంతో పాటు ఆటలకు ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. యువత చదువుతోపాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గున్నాల అరుణ,ఎంపీడీవో రామకృష్ణ, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ జడ్పీటీసీ శ్రీకుమార్, నాయకులు గున్నాల లక్ష్మన్, వెంగళవెంకన్న,ఆసరి దేవరాజు, వంగపల్లి శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీకాంత్, గోపీతో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సీఎం సహాయక నిధి చెక్కుల అందజేత

కోనరావుపేట,ప్రభాతవార్త

మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో అర్హులైనా లబ్ధిదారులకు సీఎం సహాయక నిధుల చెక్కులను టీఆర్ఎస్ నాయకులు అందజేశారు. గ్రామానికి చెందిన గొల్లపల్లి శంకర్కు రూ. 18,500, బండెల ధర్మేందర్ రూ.14 వేలు, అనుముల వేణు రూ.17 వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ దొంతరవేణి శ్రీనివాస్గౌడ్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య,రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు గోగు ప్రతాపరెడ్డి, నాయకులు ప్రవీణ్, మానుక రాజు,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## జడ్పి చైర్పర్సన్ ఇంటిపై జాతీయ జెండా అవిష్కరించారు



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవంలో భాగంగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ న్యాలకొండ ఆరుణ ఇంటిపై జాతీయ జెండా అదివారం అవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసిఆర్ పిలుపు మేరకు ఇంటిపై జతీయ జెండా అవిష్కరించడం జరిగిందన్నారు.75 వజ్రోత్సవల భాగంగా ఎందరో మహనీయుల త్యాగాల పలితం వల్లే మనకు స్వతంత్రం వచ్చిందని వారి స్మరిస్తూ ప్రజలందరు ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపు నిచ్చారు.రాబోయే తరాలకు ఈ కార్యక్రమాలు సూర్పిని ఇవ్వాలని అన్నారు.

## క్రీడల్లో ఓడినా గెలిచినా స్పోర్టీవ్గా తీసుకోవాలి

### – ఎస్ఐ వెంకటేశ్వర్లు

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండలంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మండల స్థాయి క్రీడా పోటీలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపిన ఎస్ఐ ఉర్లుగొండ వెంకటేశ్వర్లు విద్యార్థులతో మాట్లాడుతూ, క్రీడా పోటీల్లో ఓడినా గెలిచినా క్రీడా స్పూర్తిని కొనసాగించాలని సూచించారు. ప్రతీ విద్యార్థి భారత దేశానికి స్వాతంత్ర్యం తేవడానికి పోరాడిన మహనీయుల చరిత్ర తెలుసుకోవాలని భావిభారత పౌరులుగా రానున్న రోజుల్లో రాష్ట్రానికి దేశానికి సేవచేసే విధంగా ఎదగాలని దేశం పట్ల భక్తిభావాన్ని కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఉప్మాలో బోల్ల స్కబ్రర్





సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

సిరిసిల్ల పాతబస్టాండ్లోని సురభి హోటల్లో పట్టణానికి చెందిన గడ్డం రమణ ముర్తి అదివారం టిపిన్ చేయాడానికి వెళ్లే ఉప్మాలో స్కబ్రర్ వచ్చిందని హోటల్ యజమాని తెలిపిన వెంటనే స్పందిచండం లేదని అరోపించారు. యజమాని వచ్చి ప్లేట్ శుభ్రం చేయగా వచ్చిందని సమాదానం ఇచ్చాడని అన్నారు. టిపిన్లో స్కబ్రర్ తినడం జరిగిందన్నారు.మున్సిపల్ అధికారులు, పుడ్ ఇన్స్పెక్టర్ వెంటనే స్పందించి హోటల్ పై చర్యలు తీసుకోవాలని బాధితుడు అరోపించారు. హోటల్ శుభ్రత పై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# బీసీల సంక్షేమమే ధ్యేయంగా కెసిఆర్ ప్రత్యేక చర్యలు

మొదటి పేజీ తరువాయి

కరీంనగర్‌లోని సీతారాంపూర్‌లో 75 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మాణం చేసిన పద్మశాలి సంఘం హాస్టల్ భవనాన్ని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసి పౌరసరఫరాల శాఖమంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డు వైఎస్ చైర్మన్ బి.వినోద్‌కుమార్ ప్రారంభం చేశారు. భవనం ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్య అతిథులకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం శాలువాలతో సత్కరించి దేవుని చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సంధర్బంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతి కులసంఘం ఆత్మగౌరవ భవనం కోసం హైదరాబాద్ నడిబొడ్డున స్థలాన్ని కేటాయించడంతో పాటు భవన నిర్మాణానికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చించారని స్పష్టం చేశారు. గత 75 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వానికి, ఏ నాయకుడికి రాని ఆలోచనను సిఎం కెసిఆర్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. బలహీన వర్గాలను ఆదుకోవాలని 2014లోనే ఆలోచించి శ్రీకారం చుట్టారన్నారు. అయితే అమల్లో ఎన్నో ఇబ్బందులు తలెత్తాయన్నారు.





కొన్ని భూములు కోర్టు లిటిగేషన్‌లో ఉంటే.. మరికొన్ని భూములపై వివాదాలు.. కొన్ని కుల సంఘాల మధ్య ఐక్యత లేకపోవడంతో ఆనాడు ఇబ్బందిగా మారిందన్నారు. బడుగు బలహీనవర్గాల కోసం మంచి చేయాలని చూస్తే.. ఇలా ఇబ్బందులు తలెత్తడం చూసి సిఎం కెసిఆర్ ఆవేదన చెందిన రోజులున్నాయన్నారు. దీనిపై స్పందించిన మంత్రి గంగుల కమలాకర్ సమస్యల పరిష్కారం కోసం ముందుకు వచ్చి ప్రతి కులసంఘంతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారన్నారు. సిఎం కెసిఆర్ ఆకాంక్షల మేరకు సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మంత్రి గంగుల కమలాకర్‌ను హృదయపూర్వకంగా అభినందించారు. పెద్ద, చిన్న కుల సంఘం అనే తేడా లేకుండా ప్రతి కులసంఘానికి భూములను కేటాయించి భవనాల నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం నిధులను విడుదల చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్, కొత్తపెల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, పద్మశాలి సంఘం నాయకులు రమేశ్, సత్యనారాయణ తదితరులున్నారు.

# 10 జిపిఏ సాధించిన విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రభుత్వ పాఠశాలలో చదివి 10 జిపిఎ సాధించిన 32 మంది విధ్యార్థిని విధ్యార్థులకు రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ గోల్డ్‌మెడల్స్‌తో పాటు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఆదివారం వెంకట్ ఫౌండేషన్ ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి గంగుల ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్యార్థులు ఏకాగ్రతతో చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలు కల్పించిందన్నారు. నగర మేయర్ సునీల్‌రావు, కార్పొరేటర్లు ఐలేందర్, తోట రాములు, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు నందెల్లి మహిపాల్, డిఈవో జనార్ధన్‌రావు, డాక్టర్ రఘురాం, డాక్టర్ అజయ్ ఖండాళ్, వెంకట్ ఫౌండేషన్ అధ్యక్షుడు గంప వెంకట్, హరీష్ తదితరులున్నారు.






# గ్రామ స్వరాజ్య సాధనలో కళాకారులు భాగస్వాములవ్వాలి

**- ప్రేరేపితులను చేసి ఉత్తేజపరిచే నైపుణ్యం కళాకారులదే**

**- తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్**

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** ఆనాడు స్వరాజ్యం కోసం కళాకారులు ప్రజలను ఏ విధంగా జాగృతులను చేశారో, అదే విధంగా సాంస్కృతిక కళాకారులు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య సాధనలో భాగస్వాములు కావాలని మానకొండూర్ శాసనసభ్యుడు, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ అన్నారు. ఆదివారం సమాచార శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన జానపద కళాకారుల ప్రదర్శన కార్యక్రమాన్ని నగర మేయర్ వై.సునీల్‌రావు, సిపి, అదనపు కలెక్టర్లతో కలిసి కరీంనగర్ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద జెండా ఊపి ర్యాలీని ఆయన ప్రారంభించారు. కళాకారులు, చిందు యక్షగానం, ఒగ్గు కోలాటం,అమరవీరుల స్థూపం నుంచి కలెక్టరేట్ ఆడిటోరియం వరకు నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు.ప్రభుత్వ ఆదేశానుసారం దేశ ఔన్నత్యాన్ని, వజ్రోత్సవ మహోత్సవాన్ని కళల ద్వారా చెప్పాలని కరీంనగర్‌లో జానపద కళాకారుల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో కళాకారులు ప్రదర్శించిన కళారూపాలను ఆయన తిలకించారు. ఈ సంధర్బంగా రసమయి మాట్లాడుతూ భారతదేశ





స్వాతంత్ర్యోద్యమంలో ప్రజలను ప్రేరేపితులను చేసిన ఘనత కళాకారులకే దక్కుతుందన్నారు. స్వతంత్ర్య పోరాటనిరతిని ప్రజల్లో ప్రేరేపితులను చేసి జాగృతులను చేసేలా ఆరోజుల్లోనే బంకింగ్ చంద్ర చటర్జీ మొదటిసారిగా వందేమాతరం గీతాన్ని ఆలపించి ప్రజలను ఉత్తేజభరితులను చేసారన్నారు. జలియన్ వాలాబాగ్ మారణకాండలో తూటాల గాయాలను సైతం మైమరిపించేలా వందేమాతరం నినాదం మారు మ్రోగిందన్నారు. అవమానం, అణచివేత నుంచి ఎగిసిపడిన నినాదమే జైబోలో స్వతంత్ర్య భారత్ అని అన్నారు. అహింసావాదంతో స్వతంత్ర్యాన్ని సాధించిన దేశం భారతదేశమం ఒక్కటేనన్నారు. దేశం కోసం ప్రాణాలను అర్పించిన వారి త్యాగాల ఫలితాన్ని మనం అనుభవిస్తున్నామన్నారు. తెలంగాణ సాధన కోసం అసువులు బాసిన శ్రీకాంతచారి, యాదయ్య మొదలగు తెలంగాణ అమరవీరులను గుర్తుచేసుకుందామన్నారు. దేశం కోసం ఒక సైనికుడు ఏవిధంగా కష్టపడుతున్నాడో అదే విధంగా మనందరం సైనికునిలా దేశం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఒక్క తెలంగాణలో మాత్రమే 570 మంది సాంస్కృతిక కళాకారులకు ఉద్యోగం కల్పించి ప్రభుత్వంలో భాగస్వాములను చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ సునీల్‌రావు, సుడా చైర్మన్ జీవి రామకృష్ణారావు, సిపి సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, జివి శ్యాం ప్రసాద్‌లాల్, జిల్లా అధికారులు సిపివో కొమురయ్య, మెప్మా పిడి రవీందర్, డిపిఆర్‌వో అబ్దుల్ కలీం, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి రాజావీరు, జిల్లా సంక్షేమ అధికారి పద్మావతి, డిఆర్‌డివో శ్రీలత తదితరులున్నారు.








## జార్ఖండ్ గవర్నర్ చేతుల మీదుగా బంగారు పథకం

**రామగిరి-ప్రభాతవార్త:** రామగిరి మండలంలోని ఆదివారంపేట్ గ్రామానికి చెందిన ఎలువాక శ్రీకాంత్ జార్ఖండ్ గవర్నర్ బైస్ రమేష్ చేతుల మీదుగా బంగారు పథకం శనివారం రాత్రి అందుకున్నారు. వివరాలల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని ఆదివారంపేట్ గ్రామంకు చెందిన రిటైర్డ్ కార్మికుడు ఎలువాక మల్లయ్య కుమారుడు ఎలువాక శ్రీకాంత్ ధన్‌బాద్ ఐఐటి(ఐఎస్ఎం)లో ఎంటెక్ మైనింగ్ ఇంజనీరింగ్‌లో టాపర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి ధన్‌బాద్‌లో జరిగిన 41వవ వార్షిక కన్వోకేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జార్ఖండ్ గవర్నర్ బైస్ రమేష్ ఎలువాక శ్రీకాంత్‌కు బంగారు పథకంను అందించి ప్రత్యేకంగా అందించారు. ఈ క్రమంలో సొంత గ్రామామైనా ఆదివారం పేట్ గ్రామాస్తులు, గ్రామా సర్పంచ్ మైదం కుమార్‌తో పాటు రామగిరి మండలంలో పలువురు రాజకీయ నాయకులతో పాటు తన తండ్రితో పని చేసిన కార్మికులు పలువురు సంతోషం వ్యక్తం చేశారు.


